

ఉష్ణోగ్రత శుక్రవారం గరిష్ఠం : 37.0 కనిష్ఠం : 23.0

**ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక**

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

| | |
|---|---|
| అనంతపురం, రాప్తాడు, శింగనమల | :9985411608 |
| తాడిపత్రి, | : 7659062646, |
| గుంతకల్లు, ఉరవకొండ, | : 9985411657, |
| కళ్యాణదుర్గం, | :9701120019, |
| రాయదుర్గం, | : 9000406723, |

ఏసీఎం: 9985411154

# ప్రగతికి పంచ సూత్రాలు



## హెచ్చెల్సీ, హంద్రీనీవా నీటి నిల్వలు పెంచుతాం

- ఉద్యాన పంటలను మరింత ప్రోత్సహిస్తాం
- త్వరలో ఇండస్ట్రియల్ కాంక్లేవ్ నిర్వహిస్తాం
- పీ4తో తలసరి ఆదాయాన్ని రూ.4 లక్షలకు చేరుస్తాం
- సమస్యలకు 'అనంత పరిష్కారం' చూపిస్తాం
- కలెక్టర్ల సదస్సులో సీఎం అభినందించారు
- ఆంధ్రజ్యోతితో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): 'అనంత అభివృద్ధికి పంచ సూత్రాలతో ముందుకు వెళతాం. నీటిపారుదల, ఉద్యానం, పరిశ్రమలు, పీ4, పీపుల్ ఫస్ట్.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక.. వీటికి అధిక ప్రాధాన్యం ఇస్తాం. జిల్లా ప్రజల తలసరి ఆదాయాన్ని రూ.4 లక్షలకు పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతాం. ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సూచనలను, ఆదేశాలను అమలు చేస్తాం..' అని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు వెళ్లొచ్చిన జిల్లా సర్వోన్నతాధికారి.. ఆ విశేషాలను ఆంధ్రజ్యోతితో శుక్రవారం పంచుకున్నారు. జిల్లా ప్రగతికి చేపట్టే చర్యలు వివరించారు. ఆ విశేషాలు..

**● కలెక్టర్ల సదస్సులో జిల్లా పరిస్థితిపై సీఎం చంద్రబాబు స్పందన ఏమిటి..?**

**కలెక్టర్:** ముందుగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు. జిల్లా ప్రగతి చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి చెందారు.. అభినందించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగుల సహకారంతో పంచసూత్రాలు అమలు చేస్తాం. సీఎం ఆదేశాల మేరకు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను నిరుపేదల వరకూ చేరుస్తాం. పారదర్శకంగా, సమర్థవంతంగా, సత్వరమే పథకాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మన జిల్లా ప్రతినెలా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంటోంది. ఉద్యానపంట ఉత్పత్తుల ఆదాయంలో కోస్తా జిల్లాలను అధిగమించి, జీవీఏలో(గ్రాస్ వాల్యూ అడిషన్) అగ్రస్థానంలో నిలిచాము. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పి అభినందించారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ జిల్లా అగ్రస్థానంలో ఉంది. ముఖ్యమంత్రి సూచించిన విజన్-2047లో భాగంగా జిల్లా స్వల్పకాలిక, దీర్ఘకాలిక అభివృద్ధికి పంచసూత్రాలను అనుసరిస్తున్నాం.

**● జలవనరుల అభివృద్ధికి ఏం చేయబోతున్నారు..?**

**కలెక్టర్:** జిల్లాకు జలమే జీవనాధారం. హెచ్చెల్సీ, హంద్రీనీవా కీలకమైనవి. జిల్లా అభివృద్ధికి హంద్రీనీవా పథకం గేమ్ చేంజర్. ఈ రెండు పథకాల ద్వారా జిల్లాకు ఈ ఏడాది దాదాపు 46 టీఎంసీల నీరు అందింది. వీటికి అదనంగా, జిల్లాలో వీలైనంత ఎక్కువ నీటిని నిల్వ చేస్తాం. వరద నీటిని ఎక్కువగా తెచ్చుకోవడం హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను వేగవంతం చేస్తాం. హెచ్చెల్సీ నీటి నిల్వ కోసం ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టబోతున్నాం. జలశక్తి ద్వారా లక్ష ఫాం పాండ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే పనులు ప్రారంభించాం. హెచ్చెల్సీ, హంద్రీనీవా నీటి లభ్యత ఆధారంగా అనంతపురం నగరం, హిందూపురం పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీరుస్తాం. పీఏబీఆర్ అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నాం. ఎంపీఆర్, పేరూరు, బీటీపీ, చాగల్లు, సుబ్బరాయసాగర్ ప్రాజెక్టుల నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం.



**● ఉద్యాన్య పంటలను ఎలా ప్రోత్సహిస్తారు..?**

**కలెక్టర్:** కరువు జిల్లాకు హార్టికల్చర్ వరం. ఉద్యాన పంట ఉత్పత్తులు, ఎగుమతుల ఆదాయంతో జిల్లా జీవీఏ కోస్తా జిల్లాలను అధిగమించి.. మన జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఇటీవల హార్టికల్చర్ కాంక్లేవ్‌ను విజయవంతంగా నిర్వహించాం. జిల్లాలో అదనంగా 10 వేల హెక్టార్లలో ఉద్యానపంటల సాగు విస్తీర్ణం పెంచుతాము. 25వేల హెక్టార్లకు డ్రిప్, ఇరిగేషన్ కల్పించి, 29 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తుల లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇందులో భాగంగా హార్టికల్చర్ లైఫ్‌సైకిల్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ప్రీ హార్వెస్ట్‌లో సాయిల్ క్లస్టర్‌కు అనుగుణంగా ఉద్యానపంటలను గుర్తించి, నాణ్యమైన మొక్కలు, డ్రిప్ పరికరాలు అందిస్తాం. ప్రొడక్షన్ స్టేజ్‌లో ఫాం యంత్రాలను అందిస్తాం. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్, ఫాంపాండ్ల ద్వారా నీటితడులను అందిస్తాం. పోస్ట్ హార్వెస్ట్‌లో మౌలిక సదుపాయాలు, కోల్డ్‌స్టోరేజీలు, ప్యాక్ హౌసెస్, మార్కెటింగ్, కలెక్షన్ సెంటర్లు, రైపెనింగ్ చాంబర్లు, ప్రాసెసింగ్ సెంటర్లు, విదేశాలకు ఎగుమతుల కోసం అపేడా ప్రభుత్వ సంస్థతో రిజిస్ట్రేషన్ తదితర సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం. జిల్లా ప్రజల ప్రస్తుత తలసరి ఆదాయం రూ.3.14 లక్షలను రూ.4 లక్షలకు చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. నాలుగు లక్షల మెట్రిక్‌టన్నుల అరటిపండ్లను ఇప్పటికే ఎగుమతి చేశాం. రానున్న రోజుల్లో ఎగుమతులు పెంచుతాం.

**● పరిశ్రమలు.. ఉపాధి కల్పనకు ప్రణాళికలు ఏమిటి..?**

**కలెక్టర్:** ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తాం. కొత్త పరిశ్రమలు స్థాపించి, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచుతాం. జాతీయ హార్టికల్చర్ కాంక్లేవ్ స్ఫూర్తితో త్వరలో ఇండస్ట్రియల్ కాంక్లేవ్‌ను జిల్లాలో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాం. ఆ వేదికపై జిల్లాకు పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలను ఆహ్వానిస్తాం. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ సహకారంతో మరిన్ని పరిశ్రమలను జిల్లాకు తీసుకువస్తాం. కళ్యాణదుర్గం సమీపంలోని తిమ్మసముద్రం ఇండస్ట్రియల్ పార్కులో 1140 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఇందులో 21 ఎకరాల్లో రూ.30 కోట్ల పెట్టుబడితో ఆస్ట్రోస్పేస్ అనే కమర్షియల్ రాకెట్ ఇంజన్ టెస్ట్ అండ్ ఆపరేషన్ పరిశ్రమ కోసం ప్రభుత్వం అనుమతిచ్చింది. 21 ఎకరాల భూమిని ఇప్పటికే ఆ సంస్థకు ఇచ్చాం. దీని ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

**● పర్యాటక రంగం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు..?**

**కలెక్టర్:** జిల్లాలో మూడు టూరిజం సర్క్యూట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. గుత్తి కోటలో సాహజ క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి సూచించిన పి4 విధానం ద్వారా (పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్) పేదలను ధనికులైన దాతలతో అనుసంధానం చేస్తాం. జిల్లా ప్రజల వార్షిక తలసరి ఆదాయం రూ.4 లక్షలకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తాం.

**● ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా పరిస్థితి ఏమిటి..? మెరుగుపడేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు..?**

**కలెక్టర్:** 'అనంత పరిష్కారం' నినాదంతో ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ప్రజలే ముందు అనే ప్రభుత్వ నినాదంతో ముందుకు వెళతాం. అర్జీల పరిష్కారానికి, ముఖ్యంగా రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికి, మున్సిపల్, ఆరోగ్యం, పంచాయతీరాజ్ శాఖల సమస్యల పరిష్కారానికి వారం వారం సమీక్ష నిర్వహిస్తున్నాం. దీనిపై మరింత శ్రద్ధ పెడతాం. కలెక్టర్ స్థాయిలో నేను, జేసీ, డీఆర్వో, ఆర్డీఓ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులతో మాట్లాడుతాం.

## పెండింగ్ ఉన్నోళ్లు మాత్రమే ఈకేవైసీ చేయించుకోవాలి

**జేసీ శివనారాయణశర్మ**



అనంతపురం టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రేషన్‌కార్డులో ఉండి ఈకేవైసీ చేయించుకోకుండా పెండింగ్ ఉన్నవారు మాత్రమే ఇపుడు చేయించుకోవాలని జాయింట్ కలెక్టరు శివనారాయణశర్మ తెలిపారు. ఈకేవైసీ విషయంలో లబ్ధిదారులు గందరగోళ పడుతున్న ఈనేపథ్యంలో జేసీ శుక్రవారం ఓ ప్రకటనలో స్పష్టత ఇచ్చారు. కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవడం వలన ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీ కేటాయింపులు సులభంగా అందుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. నకిలీలను నిరోధించడానికి ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఇంకా 2,20,688 మంది ఈకేవైసీ చేయించుకోలేదన్నారు. వారందరూ శనివారంలోగా చేయించుకోవాలని సూచించారు. నమోదు చేసుకోని వారి జాబితాలను ఆయా ప్రాంతంలోని డీలర్లు, గ్రామసెక్రెటరీ, సివిల్ సప్లై డీటీలకు పంపామని, అక్కడకు వెళ్లి తెలుసుకోవచ్చన్నారు. ఆజాబితాలో ఉన్నవారు మాత్రమే రేషన్ షాపుడీలర్, గ్రామ రెవెన్యూ అధికారి, సివిల్ సప్లై డీటీల వద్దకు వెళ్లి ఈపోస్‌యంత్రాలలో ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని సూచించారు.

## సోషల్ పరీక్ష వాయిదా

అనంతపురం విద్య, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ నేపథ్యంలో సోమవారం జరగాల్సిన పదోతరగతి సోషల్ పరీక్షను ఏప్రిల్ ఒకటో తేదీకి వాయిదా వేసినట్లు డీఈఓ ప్రసాద్‌బాబు తెలిపారు. టెన్త్ పరీక్షల షెడ్యూల్‌లో సోషల్ పరీక్షలు మార్చి 31 లేదా ఏప్రిల్ 1గా నిర్ణయించారన్నారు. 31న రంజాన్ పండుగ నేపథ్యంలో ఏప్రిల్ 1న పరీక్షలు నిర్వహించేలా ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదేశాలిచ్చారని డీఈఓ పేర్కొన్నారు.

## బయాలజీ పరీక్షలకు 463 మంది గైర్హాజరు

టెన్త్ బయాలజీ పరీక్షలకు శుక్రవారం రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు 463 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 135 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. బయాలజీ రెగ్యులర్ విద్యార్థులు 31,108 మందికిగాను 30,765 మంది హాజరుకాగా 343 మంది గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 980 మందికిగాను 860 మంది హాజరుకాగా 120 మంది గైర్హాజరయ్యారు. డీఈఓ ప్రసాద్‌బాబు, ఏసీ గోవింద్ నాయక్ రెండు కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ 33 కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ 7 కేంద్రాలను తనిఖీ చేశారు. ఓపెన్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ పరీక్షలకు 1032 మందికిగాను 834 మంది హాజరు కాగా 198 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

**ఎస్సీ సబ్సిడీ రుణాలపై కసరత్తు**
(4వ పేజీలో..)

## పవిత్ర మాసం రంజాన్

**జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్.. ఘనంగా ఇఫ్తార్ వేడుకలు**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం ప్రెస్‌క్లబ్, మార్చి28(ఆంధ్రజ్యోతి): ముస్లింలకు రంజాన్ ఎంతో పవిత్రమైన మాసమని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ శివనారాయణశర్మ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, డీఆర్వో మలోల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఉపవాస దీక్ష విరమణ చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు నియమనిష్ఠలతో రంజాన్ ఉపవాసాలు చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ముస్లిం మైనార్టీల కోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. ప్రతి ముస్లిం రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమశాఖ ఏడీ రామసుబ్బారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మొద్దీన్, టీడీపీ నాయకులు గంగారామ్, సరిపూటి రమణ, సైఫుద్దీన్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసుకోండి

అనంతపురం టౌన్, మార్చి28 (ఆంధ్రజ్యోతి): ఒకటో తేదీన చేపట్టే పింఛన్ల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పింఛన్ల పంపిణీ ఏర్పాట్లపై సంబంధితశాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో కలెక్టరు శుక్రవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,79,165మంది పింఛన్ల లబ్ధిదారులు ఉన్నారని, వీరికోసం ప్రభుత్వం రూ.123.76కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. ఒకటో తేదీన ఉదయం 7గంటల నుంచి పంపిణీ మొదలుపెట్టాలన్నారు. పింఛన్ సొమ్మును శనివారం బ్యాంకుల నుంచి డ్రా చేసుకొని భద్రంగా ఉంచుకోవాలన్నారు. పింఛన్ల పంపిణీకి సంబంధించి కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పీ-4 కార్యక్రమం విజయవాడలో ఈనెల 30న సీఎం చేతులమీదుగా ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి జిల్లా నుంచి బస్సు ఏర్పాటు చేసి, మహిళా సంఘాల సభ్యులను పంపించాలని కలెక్టరు ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య, ఎల్డీఎం నర్సింగరావు, సీపీఓ అశోక్‌కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, వివిధశాఖల అధికారులు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## అనంతలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయండి

● కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఎంపీ అంబికా వినతి



కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ అంబికా

అనంతపురం అర్బన్, మార్చి 28 (ఆంధ్ర జ్యోతి): అనంతపురం నగరంలో భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంతికి ఆయన వినతి పత్రం అందజేశారు. అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఏఎంఆర్‌యూటీ) 2.0 పరిధిలో వంద శాతం పారిశుధ్య నిర్వహణ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ నగరంలో మురుగు నీటి సమస్య ఇంకా తీవ్రంగా ఉందన్నారు. నగరంలో మురుగునీటి వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు నేరుగా ఓపెన్ డ్రైనేజీ కాలువల్లోకి వెళ్లిపోతోందన్నారు. దీంతో మరువ వంక 30 శాతం, నడిమి వంక 70 శాతం కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. ఈ కాలుష్యం తడకలేరు నది, శింగనమల చెరువును ప్రభావితం చేసి, తాగునీటి వనరులను, వ్యవసాయాన్ని దెబ్బతీస్తోందన్నారు. దీనికితోడు అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు డ్రైనేజీ మార్గాలను సంకుచితం చేయడంతో వర్షాకాలంలో భీకర పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. అండర్ డ్రైనేజీ లేకపోవడంతో నీటి సంబంధిత వ్యాధులు, దోమల సమస్య, భూగర్భజల కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

### మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయాలి

అనంతపురంలో మెగా ఫుడ్ పార్క్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ శాఖ సంయుక్త కార్యదర్శి రంజిత్ సింగ్‌ను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. జిల్లాలో ఉద్యాన పంటల అభివృద్ధి కోసం మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని కోరారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



హర్షవర్ధిని (ఫైల్)

అనంతపురం క్రైం, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయంతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని హర్షవర్ధిని(18) శుక్రవారం ఉరి వేసుకుందని అనంతపురం రూరల్ సీఐ శేఖర్ తెలిపారు. రూరల్ మండల పరిధిలోని జీఎం కాలనీకి చెందిన హర్షవర్ధిని నగరంలోని ఎస్ఎల్ఎన్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదివింది. ఈ నెలలో పరీక్షలు రాసింది. సరిగా రాయలేదని, ఫెయిల్ అవుతానని ఆందోళన చెందేది. ఈ క్రమంలో తల్లిదండ్రులు పనికి వెళ్లగా, ఇంట్లో ఉరివేసుకుంది. వారు సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ప్రాణాలు కోల్పోయింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

## ఎంపీపీల ఎన్నిక వాయిదా

**కోరం లేకపోవడమే కారణం**

- ఆగిన రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ ఎన్నికలు
- గాండ్లపెంటలో ప్రిసైడింగ్ అధికారి మార్పు
- జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ హౌస్ అరెస్టు



జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

అనంతపురం విద్య/ పుట్టపర్తి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): కోరం లేకపోవడంతో శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. గాండ్లపెంట మండలం ప్రిసైడింగ్ ఆఫీసర్, ఏపీఎంఐసీ పీడీ సుదర్శన్ టెన్షన్‌కు గురై, నిస్సహాయత వ్యక్తం చేయడంతో జిల్లా కలెక్టర్ విషయాన్ని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాలతో కొత్త ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా శ్రీసత్యసాయి డ్వామా పీడీ విజయప్రసాద్‌ను నియమించారు. ఆయన ఆధ్వర్యంలో ఉదయం గాండ్లపెంటలో ఎన్నికల నిర్వహణకు యత్నించారు. ఏడుగురు ఎంపీటీసీ సభ్యుల్లో నలుగురు రావాల్సి ఉండగా ముగ్గురే హాజరు కావడంతో కోరం లేదని ఎన్నికను వాయిదా వేశారు. రామగిరిలో 9 మంది ఎంపీటీసీల్లో ఐదుగురు సభ్యులు రావాల్సి ఉండగా నలుగురు మాత్రమే హాజరు కావడంతో కోరం లేక ఎన్నికలు వాయిదా వేశారు. ఈ రెండు మండలాల్లో ఎన్నికలు వాయిదా పడటంపై జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ....రెండు చోట్ల కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయన్నారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌కు రిపోర్ట్ చేశామన్నారు. తర్వాత (మిగతా 4లో...)

## పద్ధతి మార్చుకో ప్రకాశ్..!

**కలుగులో దాక్కున్నా వదలిపెట్టం**

**ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్**



అనంతపురం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వ్యవహారశైలిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పద్ధతి, మాట తీరు మార్చుకోవాలని, లేకుంటే కలుగులో దాక్కున్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. రామగిరి ఎంపీపీ ఎన్నిక విషయంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వ్యవహరించిన తీరు దారుణమని అన్నారు. ఎంపీపీ ఎన్నిక సమయంలో ఏ పార్టీ సభ్యులకైనా ఇష్టపూర్వకంగా వ్యవహరించే హక్కు ఉంటుందని అన్నారు. వారి సభ్యులు 8 మంది ఉన్నా ఎందుకు హంగామా చేశారో ప్రకాష్‌రెడ్డే చెప్పాలని అన్నారు. విప్ జారీ పేరుతో కొందరు బీసీ నాయకులను అక్కడికి పంపి ఉద్దేశపూర్వకంగా కవ్వింపు చర్యలకు పాల్పడింది వాస్తవం కాదా అని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే ఆయన వాహనంలో మారణాయుధాలతో మనుషుల్ని పంపించి భయాందోళనలకు గురిచేశారని, టీడీపీ నాయకులు సంయమనం పాటించారని అన్నారు. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారని అన్నారు. టీడీపీ నాయకుల వాహనాలను ధ్వంసం చేసింది చాలక.. తామే బీసీ నాయకులపై దాడి చేసినట్లు మాట్లాడటం ఏమిటని మండిపడ్డారు. రామగిరి ఎస్ఐ సుధాకర్‌యాదవ్‌పై ప్రతిసారి విమర్శలు చేస్తూ, పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ నాయకులపై దాడులు అనే బదులు.. రామగిరికి మీ సోదరులిద్దరిని పంపి ఉండొచ్చు కదా అని ప్రశ్నించారు. 'అధికారం అనుభవించేందుకు, దోచుకునేందుకు మీ అన్నలు ఉండాలి. గొడవలకు బీసీ నాయకుల్ని బలి చేస్తారా?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలం ఉందని చెప్పుకునే ప్రకాష్‌రెడ్డి క్యాంపుల పేరుతో డ్రామాలు ఎందుకు ఆడారో చెప్పాలని నిలదీశారు. రెవెన్యూ డివిజన్‌కు సంబంధం లేని పెనుకొండకు వెళ్లి.. అక్కడ మీ జిల్లా అధ్యక్షురాలితో కలిసి నాటకాలు ఆడటం ఏమిటి..?' అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే అయి ఉండి పోలీసుల మీదకు రౌడీలా వెళుతూ.. బూతులు తిడతావా అని ప్రశ్నించారు. 'మీ పార్టీ ఎంపీటీసీలపై మీకు నమ్మకం లేక వారిని రామేశ్వరం వరకూ తీసుకెళ్లి ఇబ్బందులు పెట్టారు. పేరూరు-2 ఎంపీటీసీ కూతురుకు ఆరోగ్యం బాగా లేకపోతే చూసేందుకు వెళ్లకుండా కట్టడి చేశారు. చివరకు ఆమె మీ చెరనుంచి తప్పించుకొని వస్తే మేము కిడ్నాప్ చేసినట్లు పుకార్లు పుట్టించారు. ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన నీకు ఇలా వ్యవహరించేందుకు సిగ్గుగా లేదా?' అని మండిపడ్డారు. ఇంకా అధికారంలో ఉన్నామన్న భ్రమలో ప్రకాష్‌రెడ్డి ఉన్నారని, తాము మౌనంగా ఉండటానికి ప్రధాన కారణం సీఎం చంద్రబాబునాయుడేనని అన్నారు. ఎలాంటి హింసాత్మక సంఘటనలు వద్దని, ప్రశాంతంగా అభివృద్ధివైపు వెళ్లాలని సీఎం తమకు సూచించారని అన్నారు. పద్ధతి మార్చుకోకపోతే తామేమిటో చూపించాల్సి వస్తుందని తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిని హెచ్చరించారు.

## విచారణతో వణుకు

- ఆడుదాం.. ఆంధ్రాలో అడ్డగోలుగా అవినీతి
- రూ.లక్షలు స్వాహా
- అప్పటి డీఎస్ఏ చీఫ్ కోచ్‌పై ఆరోపణలు
- ఏసీబీ ఎంక్వైరీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం
- అక్రమార్కుల గుండెల్లో రైళ్లు (4లో...)

## ఏమయ్యాయో.. ఏమో..!

కనిపించని కోవిడ్ వైద్య పరికరాలు (వివరాలు 4లో...)

ఎండ పొడ ఏమాత్రం తగలని జీవితం. పని అంతా నీడ పట్టునే. టేప్ రికార్డర్‌లో వినసొంపైన పాటలు వింటూ.. పోగులను అందమైన చీరలుగా తయారు చేస్తూ హాయిగా కాలం గడిపే నేతన్నను చూసి ఇది కదా జీవితం అంటే అని ఎండలో పని చేసే కష్టజీవులు కాస్త అసూయ పడేవారు. ఇదంతా గతం. పెరిగిన టెక్నాలజీ వల్ల చేతి మగ్గాలు కనుమరుగయ్యాయి. మొత్తం మరమగ్గాల మయం అయిపోయింది. ఒకప్పుడు చేనేత మగ్గాలతో కళకళలాడిన ఇళ్లు, ఊళ్లు నేడు వెలవెల బోతున్నాయి. కుటుంబ పోషణ భారమై చేనేతలు ఇతర వృత్తుల్లోకి మారారు. ఆకోవకు చెందిన వ్యక్తే సోమందేపల్లిలోని మణికంఠ కాలనీకి చెందిన చేనేత కార్మికుడు నాగరాజు.



మజ్జిగ అమ్ముకుంటున్న నేతన్న నాగరాజు

# పోగు బంధం తెంచుకుని..

● ఒకప్పుడు నాలుగు మగ్గాలతో బాగా బతికి.. ● నేడు మజ్జిగ అమ్ముకుంటూ జీవనం

నాగరాజు ఒకప్పుడు బాగా బతికాడు. నాలుగు మగ్గాలు ఏర్పాటు చేసుకుని నలుగురికి ఉపాధి కల్పించాడు. ప్రస్తుతం అప్పులపాలై తాను దర్జాగా బతికిన ఊరిలో సైకిల్‌పై వీధి వీధి తిరిగి మజ్జిగ అమ్ము కుంటున్నాడు. ఆయన్ను కదిలిస్తే తన కడుపుమండిన కష్టాలను వివరించారు. తొమ్మిదేళ్ల కిందట మగ్గాల కోసం ఇల్లు

## పువ్వులమ్మిన చోటే..

బాడుగకు తీసుకుని నాలుగు చేతిమగ్గాలు ఏర్పాటు చేసుకున్నానన్నారు. నలుగురికి పని కల్పిస్తూ ముడిసరుకులను మాస్టర్‌వీవర్స్ వద్ద తెచ్చుకుని ఒక్కో మగ్గంపై వారానికి ఒకటి రెండు చీరలు తయారీ చేయించేవాడినన్నారు. నాలుగు మగ్గాలలో నేసిన చీరలను ఒక్కోదానికి మాస్టర్ వీవర్స్ వెయ్యి చొప్పున ఇచ్చేవారన్నారు. అందులో ఖర్చులన్నీ పోను చీరపై రూ.300 మిగిలేదన్నారు. ఇలా వారానికి రూ.2వేల నుంచి రూ.3వేలు సంపాదించే వాడినని తెలిపారు. తరువాత కాలంలో చేతిమగ్గాలు వైభవం కోల్పోవడంతో గిట్టుబాటు ధర లేక మగ్గాలు అమ్మేసి సెక్యూరిటీ గార్డ్‌గా బెంగళూరులో మూడేళ్లపాటు జీవనం సాగించినట్లు తెలిపారు.

## కుమారుడి అనారోగ్యంతో సొంతూరికి..

పెద్దకుమారుడికి ఆరోగ్యం సరిగా ఉండకపోవడంతో ఉద్యోగం వదిలి స్వగ్రామానికి వచ్చినట్లు వెల్లడించాడు. అనంతరం రెండేళ్ల బేల్దారి పనులు చేశానన్నారు. కరోనా వ్యాధి ప్రబలడం, తనకు ఆరోగ్యం క్షీణించడంతో రూ.2లక్షలు దాకా ఖర్చుచేసి బతికి బయటపడ్డానన్నారు. ప్రస్తుతం కూలి పనులు చేతకక మజ్జిగ అమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.5లక్షలు అప్పులున్నాయన్నారు. సొంత ఇల్లు కూడా లేక బాడుగ ఇంటిలో నివాసముంటున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా మజ్జిగ అమ్మితే రోజూ రూ.200 గిట్టుబాటు అవుతుందన్నారు. తనకు భార్య అంజినమ్మ, కుమారులు ఆదినారాయణ, ఓబుళరాజు, నరసింహ ఉన్నారు. వీరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతుండగా చాలీచాలని సంపాదనతో తాను సంసారాన్ని నెట్టుకొస్తున్నట్లు తెలిపారు.

- ఆంధ్రజ్యోతి, సోమందేపల్లి



కుటుంబ సభ్యులతో చేనేత నాగరాజు



# మయ్యాయో ఏమో..!

కరోనా పేరు వింటేనే ఇప్పటికీ జనం బెంబేలెత్తిపోతారు. ఆ సమయంలో అవసరమైన వైద్య పరికరాలు, మందులు అందించడానికి ప్రభుత్వం ఇబ్బంది పడింది. అలాంటి సమయంలో మేమున్నామంటూ మానవతా మూర్తులు, దాతలు ముందుకొచ్చి వైద్య పరికరాలు, యంత్రాలు విరాళంగా ఇచ్చారు. అందులో భాగంగా జిల్లాలో అనేక మంది పరిశ్రమల యాజమానులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు, ఎన్‌ఆర్‌ఐలు ముందుకొచ్చి ఈ యంత్రాలను అందజేశారు. అలాంటి యంత్రాలను ఎంతో బాధ్యతగా దాచిపెట్టుకోవాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో కరోనా వైద్యపరికరాలు ఉన్నాయా..? ఉంటే ఎక్కడ ఉన్నాయో కూడా వైద్యాధికారులకు తెలియదంటే.. వైద్యాశాఖల పనితీరు ఎంత అధ్వానంగా ఉందో ఇట్టే తెలిసిపోతుంది.

కనిపించని కొవిడ్ వైద్య పరికరాలు

అప్పట్లో వేలాది మంది దాతల సహకారం

సమాచారం చెప్పలేనిస్థితిలో వైద్యాధికారులు

అనంతపురం టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): కరోనా సమయంలో బాధితులకు అత్యవసరంగా చికిత్సలు అందించడానికి దాతలు అవసరమైన వైద్యపరికరాలు, యంత్రాలు కొనుగోలు చేసి వైద్యశాఖలకు అందజేశారు. అధికారుల రికార్డుల ఆధారంగా 8,341 వైద్య పరికరాలు అందించారు. అందులో ముఖ్యంగా.. బీఐ పీపీఏపీ అండ్ వీ-పీఏపీ 73, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్ (5ఎల్) 725, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్(10ఎల్) 30, సీ-పీఏపీ 5, ఈసీజీ యంత్రాలు 5, డెఫిబ్రిలియేటర్స్3, మల్టిపారమానిటర్స్ 20, ఐఆర్ థర్మామీటర్స్ 2196, ఫింగర్‌టిప్ పల్స్ ఆక్సీమీటర్స్ 2,950, హ్యాండ్‌హెల్డ్ పల్స్ ఆక్సీమీటర్స్ 82, సిరంజ్ పంప్స్ 40, సక్షన్ అపారెట్స్ 20, ఆక్సిజన్ సిలిండర్స్ 1666, ఆక్సిజన్ ఫ్లోమీటర్స్ 500, ట్రాన్స్‌పోర్ట్ వెంటిలేటర్స్ 5, సీ-పీఏపీ వీడియా ట్రిక్స్ 10, వీడియో బ్రాంకోస్కోప్ మానిటర్స్ 6, ఎక్స్‌రే100ఎంఏ, వీడియో లార్యాంగోస్కోప్ ఒక్కొక్కటి, డిస్పోజబుల్ బ్లేడ్స్ 5 కరోనా సమయంలో దాతలు అందించారు. ఈ యంత్రాలను జిల్లా ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ, క్యాన్సర్ యూనిట్, సీహెచ్‌సీలలో ఏర్పాటు చేసిన కొవిడ్ చికిత్స సెంటర్లకు అందజేశారు. మరోవైపు తాడిపత్రి, సూపర్‌స్పెషాలిటీలో జర్మనీషెడ్లు ఏర్పాటుచేసి కరోనా బాధితులకు చికిత్సలు అందించారు. అక్కడ కూడా మెగా కంపెనీ నుంచి కోట్లు విలువచేసే వైద్యపరికరాలు విరాళంగా అందజేసింది. ఆ పరికరాలు ఉన్నాయా లేదా మాయమైపోయాయా అనేది అర్థంకావడంలేదు. ఆయా వైద్యశాఖల అధికారులు సైతం వీటి గురించి అడిగితే ఏదో సమాచారం చెప్పి తప్పించుకుంటున్నారు.





జిల్లా ఆసుపత్రిలోని గోదాములో అట్టపెట్టెలో నిల్వ ఉంచిన ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్

## మాకు సంబంధం లేదు

కరోనా సమయంలో ఇచ్చిన వైద్య పరికరాల గురించి మాకు సంబంధంలేదు, డీసీహెచ్‌ఎస్, జీజీహెచ్‌లకు మాత్రమే వాటిని అందజేశారు. అవి ఏమిటో కూడా మాకు తెలియదు. ఒక వేళ సమాచారం తెలుసుకొని చెప్పమంటే చెబుతా.



- డాక్టర్ ఈబీ దేవి, డీఎంహెచ్‌ఓ

## ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్‌ను వాడుతున్నాం

కరోనా సమయంలో దాతలు వివిధ రకాల వైద్యపరికరాలు ఇచ్చిన విషయం వాస్తవమే. అందులో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను ఆసుపత్రి గోడౌన్‌లో ఉంచాం. రోగులకు అవసరమైనపుడు వాటిని వినియోగిస్తున్నాం. మిగిలినవాటి గురించి నాకు పూర్తిగా తెలియదు.



- డాక్టర్ వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్

## దొరికిన వాటిని దాచిపెట్టాం

నేను వచ్చిన తర్వాత పంగల్‌రోడ్డు నందుగల డీఆర్‌డీఏ శాఖకు చెందిన సమావేశ మందిరంలో ఎన్నికల డ్యూటీ వేశారు. ఆ సమయంలో అక్కడికి వెళితే కరోనాకు వినియోగించిన వైద్యపరికరాలు ఉన్నాయని తెలిసింది. వాటిని తీసుకొచ్చి పాతూరు సీడీ ఆసుపత్రిలో దాచి ఉంచాం. మిగిలిన పూర్తి సమాచారం తెలియాలంటే డీఎంహెచ్‌ఓ కార్యాలయం వాళ్లనే అడగాలి.



- డాక్టర్ పాల్ రవికుమార్, డీసీహెచ్‌ఎస్

## యోగా అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి యోగా అవార్డులకు అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఉదయ్‌భాస్కర్ తెలిపారు. యోగా ప్రచారం, యోగా అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు, జాతీయ వ్యక్తి, జాతీయ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల విభాగాలవారీగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు కనీసం 20 ఏళ్లుగా యోగా సేవలో ఉంటూ, వయస్సు 40ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఫోన్ నంబరు 08554-315632లో సంప్రదించాలని కోరారు. వెబ్‌సైట్@http:///innovateindia.mygov.in/pm-yoga-awards-2025

## భద్రం బాబూ..



తీగ చింత తినేందుకు రుచిగానే ఉండొచ్చు..! పట్టు తప్పితే.. పరిస్థితి ఏమిటో ఒక్కసారి ఆలోచించు..!

(అనంతపురం నగర శివారులోని హెచ్చెల్సీ పైప్ లైన్ మీద నిలబడి తీగ చింతకాయలు కోసేందుకు చిన్నారుల పాట్లు.. పీట్లు)

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి



తీగ చింత కాయలు

# ఎంపీపీల ఎన్నిక వాయిదా

(3వ పేజీ తరువాయి..)

ఎన్నికల కమిషనర్ ఇచ్చే నోటిఫికేషన్ ఆధారంగా ఈ రెండు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు.

### బంగ్లాలో జడ్పీ చైర్‌పర్సన్ హౌస్ అరెస్టు

జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం ఆమె పెనుకొండ, రామగిరి ప్రాంతాల్లో వైసీపీ నాయకులతో కలిసి హడావుడి చేశారు. పెనుకొండలో మాజీ మంత్రి ఉష శ్రీచరణ్‌తో కలిసి రోడ్డుపై ధర్నా చేశారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆమెను టూ టౌన్ పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. దీంతో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆమెను పరామర్శించారు.

### బలమున్నా వైసీపీ గైర్హాజరు డ్రామా

రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ స్థానాల ఎన్నికల్లో పోటీ పడలేక వైసీపీ గైర్హాజరు డ్రామాకు తెరలేపింది. ఈరెండు స్థానాల్లో వైసీపీకి అత్యధిక స్థానాలున్నా తమ సభ్యులను పోటీలో నిలబెట్టలేదు. ఎన్నికల కేంద్రంలోకి వెళితే తమ పార్టీ ఎంపీటీలు చేజారిపోతారేమోనన్న ఆందోళనతో అధికార పార్టీపై ఆరోపణలు గుప్పించి ఎన్నికకు గైర్హాజరైంది. గాండ్లపెంటలో ఏడు స్థానాల్లో ఆరు వైసీపీవే కాగా ఇద్దరు ఎంపీటీ సీలు కూటమివైపు నిలబడ్డారు. ఇక్కడ నలుగురు ఎంపీటీసీలను వైసీపీ క్యాంపులో పెట్టుకున్నా ఎన్నికలను ఎదుర్కోలేకపోయారు. కూటమి పార్టీలపై ఆరోపణలు చేసి ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు కదిరిలో వీడియోలు రిలీజ్ చేశారు. రామగిరిలో 10 ఎంపీటీసీ స్థానాల్లో 9 వైసీపీకాగా, ఒక్క స్థానంలో టీడీపీ నెగ్గింది.



గాండ్లపెంటలో హాజరైన ముగ్గురు టీడీపీ సభ్యులు

శుక్రవారానికి వైసీపీ బలం ఐదుగురికి పడిపోంది. ఇక్కడ ఐదుగురు సభ్యులు ఉంటే ఎంపీపీ స్థానం ఎన్నికకు కోరం సరిపోతుంది. అయినా ఎన్నికల్లో పాల్గొనకుండా తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో ఉన్నట్లు ఐదురుగు వైసీపీ ఎంపీటీసీలతో వీడియోలు విడుదల చేయించి సోషల్ మీడియాలో వైరల్ చేసింది. వారంతా ఎన్నికలకు గైర్హాజరయ్యారు. ఈఎన్నికల్లో వైసీపీ పక్కా ప్రణాళికతో తమ సభ్యులను క్యాంపులకు తరలించి ఎన్నికల నిబంధనలు అడ్డుపెట్టుకుని చివరకు గైహాజరు డ్రామా ఆడినట్లు స్పష్టంగా కన్పిస్తోంది.

### బాణసంచా పేల్చిన టీడీపీ శ్రేణులు

ఎంపీపీ ఎన్నిక వాయిదా పడిందని తెలియడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు రామగిరిలో బాణసంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు రామ్మూర్తినాయుడు, సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి వైసీపీ సభ్యులు టీడీపీ వైపు ఆకర్షితులయ్యారన్నారు. వైసీపీ వారి వద్ద ఉన్న ఐదుగురు సభ్యులు తమవైపు వస్తారన్న అనుమానంతో వారిని ఎన్నికకు హాజరుకాకుండా చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. ప్రకాశ్‌రెడ్డి చేత కాని వ్యక్తి అని, అందుకే ఆయన సభ్యులను ఎన్నికకు దూరంగా తీసుకెళ్లారని ఆరోపించారు.

# విచారణతో వణుకు..!

## ఆడుదాం.. ఆంధ్రాలో అడ్డగోలుగా అవినీతి

రూ.లక్షలు స్వాహా

అప్పటి డీఎస్‌ఏ చీఫ్ కోచ్‌పై ఆరోపణలు

ఏసీబీ ఎంక్వైరీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం

అక్రమార్కుల గుండెల్లో రైళ్లు



నాసిరకంగా ఉన్న ఆడుదాం ఆంధ్రా క్రికెట్ సామగ్రి



నార్పల స్టేడియంలో ఓ గదిలో ఉంచిన ఆడుదాం ఆంధ్రా కిట్లు



నాసిరకంగా ఆడుదాం ఆంధ్రా బ్యాడ్మింటన్ ర్యాకెట్లు

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ఆడుదాం ఆంధ్రా పేరుతో నిర్వహించిన క్రీడాపోటీలు.. అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అవినీతి, పార్టీ ప్రచారానికే పోటీలు నిర్వహించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దోపిడీయే లక్ష్యంగా ప్రక్రియ సాగించారు. క్రీడాకారులకు నీరు కూడా ఇవ్వకున్నా.. ఏకంగా భోజనాలు పెట్టినట్లు బిల్లులు కాజేశారు. అత్యంత నాసిరకం క్రీడా కిట్లతో నిధులు దిగమింగారు. ప్రైజ్‌మనీ అన్నింటా అక్రమాలే. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు వేసిన ఈ స్టంట్‌లో అడ్డగోలుగా దోచుకుతిన్నారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఆడుదాం ఆంధ్రా నిర్వహణలో ఏసీబీ విచారణకు ఆదేశించడంతో అప్పట్లో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడిన వారిలో వణుకు మొదలైంది.

### సొంత ప్రచారం

గత వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లపాటు క్రీడాభివృద్ధిని గాలికొదిలేసింది. ఎన్నికలకు ముందు 'ఆడుదాం.. ఆంధ్రా' అంటూ యువతను మభ్యపెట్టే ప్రయత్నం చేసింది. టీ షర్టులతో మొదలు వైసీపీ రంగులు, జగన్ బొమ్మలతో సొంత ప్రచారం చేసుకుంది. నాసిరకంగా కిట్లు, ఈవెంట్ నిర్వహణ నిర్వీర్యం, ముగింపు పోటీలు, ప్రైజ్‌మనీ ఇలా అన్నింటా నిధులు భారీగా దుర్వినియోగం చేశారు. అప్పటి డీఎస్‌డీఓ జేబులు ఫుల్లుగా నింపుకున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

### సగం స్వాహా...

ఆడుదాం.. ఆంధ్రా పోటీల నిర్వహణకు జిల్లాకు రూ.1.20 కోట్లు కేటాయించారు. అప్పట్లో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) చీఫ్ కోచ్‌గా పనిచేసిన నరసింహారెడ్డి అందులో సగం రూ.60లక్షల వరకు కాజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమాలు బయటపడకముందే అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దల అండదండలతో విజయవాడకు బదిలీ చేయించుకుని వెళ్లారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల నిర్వహణ, నిధుల గోల్‌మాల్‌పై ప్రభుత్వానికి, పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలోనే అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. నిధులు స్వాహాలో డీఎస్‌డీఓతోపాటు ఎవరెవరి పాత్ర ఉంది, అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉందా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏసీబీ విచారణలో భారీఎత్తున అక్రమాలు వెలుగుచూసే అవకాశాలున్నాయన్న చర్చ సాగుతోంది. గుంటూరు జిల్లా డీఎస్‌డీఓగా బదిలీపై వెళ్లిన తరువాత ఆయన సుమారు పదిసార్లు జిల్లాకు రహస్యంగా వచ్చి వెళ్లినట్లు సమాచారం. అక్రమాలు బయటకు పొక్కకుండా సర్దుబాటు చేసుకోవడానికే వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది.

### సామగ్రిని నిల్వ ఉంచాం

విచారణకు సంబంధించి ఉన్నతాధికారుల నుంచి ప్రస్తుతానికి సమాచారం లేదు. ఆడుదాం ఆంధ్రా పోటీలకు తెప్పించిన క్రీడాసామగ్రిని నిల్వ ఉంచాం.



- ఉదయ్‌భాస్కర్, డీఎస్‌డీఓ



# ఎస్సీ సబ్సిడీ రుణాలపై కసరత్తు

ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ రాధిక

ఇంటర్వ్యూ interview

ఎస్సీ సబ్సిడీ రుణాలపై కసరత్తు ప్రారంభించినట్లు ఎస్సీ సంక్షేమశాఖ ఉప సంచాలకురాలు (డీడీ), ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కూడా అయిన రాధిక చెబుతున్నారు. సంక్షేమ వసతిగృహాల్లో వసతుల కల్పనపై దృష్టి సారిస్తున్నామన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ, కార్పొరేషన్‌ను సమన్వయంతో నడిపిస్తూ ఎస్సీ వర్గాలకు పథకాలను చేరువ చేయడమే లక్ష్యం అంటున్న ఆమెతో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ..

**ప్రశ్న: పదో తరగతి పరీక్షలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?**

**జవాబు:** ఏఎస్‌డబ్ల్యూటలు, వార్డెన్లు రాత్రివేళల్లో హాస్టళ్లలో బస చేయాలని ఆదేశాలు జారీ చేశాం. ఈసారి పదో తరగతి ఫలితాల్లో ఎస్సీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులందరూ పాసయ్యేలా చర్యలు చేపట్టాం.

**ప్రశ్న: హాస్టళ్లలో వసతులెలా ఉన్నాయి..?**

**జవాబు:** జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే శిథిలావస్థకు చేరిన భవనాల మరమ్మతులు చేపడుతున్నాం. తాజాగా ప్రతి హాస్టల్‌కు వంట సామగ్రి పంపిణీ చేశాం. విద్యార్థులకు దుప్పట్లు, ఆట వస్తువులు పంపిణీ చేశాం.

**ప్రశ్న: ఎస్సీ కార్పొరేషన్‌లో రికవరీలు ఎలా సాగుతున్నాయి..?**

**జవాబు:** ఎస్సీ కార్పొరేషన్‌లో 2014-19 మధ్య కాలంలో అమలైన పథకాలకు సంబంధించి రికవరీల విషయంలో రాజీపడటం లేదు. ఇప్పటికే ఎన్‌ఎస్‌కేఎఫ్‌డీసీ, ఎన్‌ఎస్‌ఎఫ్‌డీసీ పథకాల కింద లబ్ధిపొందిన వారి నుంచి రికవరీలకు క్షేత్రస్థాయిలో అధికారులను పంపుతున్నాం. రికవరీలు చేస్తున్నాం.

**ప్రశ్న: ఎస్సీ సబ్సిడీ రుణాల పరిస్థితేంటి?**

**జవాబు:** ఎస్సీ కార్పొరేషన్‌లో ఈ ఏడాదికి సంబంధించి సబ్సిడీ రుణాల ప్రక్రియపై కసరత్తు సాగుతోంది. యూనిట్ల వారీగా రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలోనే సబ్సిడీ రుణాలకు సంబంధించిన విధివిధానాలు ప్రకటిస్తాం. - ఆంధ్రజ్యోతి, అనంతపురం ప్రెస్‌క్లబ్


CELEBRATING 26 YEARS OF VIJETHA
26 ఏళ్ల విజయం,
విశ్వావసు నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
విజేత Fresh Healthy Living
ALL PRODUCTS PRICED LESS THAN MRP
CABBAGE PER KG Vijetha Price ₹9
KHEERA PER KG Vijetha Price ₹14
TOMATO LOCAL PER KG Vijetha Price ₹15
CAULIFLOWER PER PC Vijetha Price ₹19
BEET ROOT / BRINJAL ROUND BLACK PER KG Vijetha Price ₹19
CARROT PER KG Vijetha Price ₹25
KADDU (BOTTLE GOURD) PER KG Vijetha Price ₹25
ONION RED PER KG Vijetha Price ₹28
POTATO PER KG Vijetha Price ₹29
DONDA PER KG Vijetha Price ₹32
BENDI PER KG Vijetha Price ₹35
COCONUT PER PC Vijetha Price ₹39
RAW MANGO PER KG Vijetha Price ₹59
KIRAN MELON PER KG Vijetha Price ₹17
ORANGE IMPORTED / PLUM FRUIT /KIWI FRUIT REGULAR PER PC Vijetha Price ₹29
KHARBUJ (MUSK MELON) PER KG Vijetha Price ₹36
BANANA FRUIT PER KG Vijetha Price ₹39
PAPAYA PER KG Vijetha Price ₹49
GRAPES GREEN SEEDLESS PUNET PER PUNET Vijetha Price ₹59
APPLE ROYAL GALA PER KG Vijetha Price ₹269
AADHAAR SUNFLOWE OIL 1LTR POUCH MRP ₹ 188 Vijetha Price ₹139 ONLY
SAFFOLA OIL GOLD 5LT GET 5KG AASHIRVAAD POPULAR ATTA WORTH ₹355/- MRP ₹ 1182 Vijetha Price FREE
SAFFOLA OIL ACTIVE 1LT MRP ₹ 197 Vijetha Price ₹129 ONLY
BRU INSTANT COFFEE PWD 200G POUCH MRP ₹ 680 Vijetha Offer ₹50 OFF ON MRP
TAJ MAHAL TEA LEAF 500G MRP ₹ 470 Vijetha Offer ₹75 OFF ON MRP
BOOST REGULAR 750G POUCH MRP ₹ 469 Vijetha Offer ₹80 OFF ON MRP
ORIGINAL KIMIA DATES 400G BOX MRP ₹ 310 Vijetha Offer BUY 1 GET 1 FREE
CAVINS MILKSHAKE 175ML MRP ₹ 40 Vijetha Offer BUY 1 GET 1 FREE
HERITAGE MILK SHAKE 180ML (VANILLA / STRAWBERRY/RICH PISTA) MRP ₹ 40 Vijetha Offer BUY 1 GET 1 FREE
COCO ROYAL BASIL SEED 290ML (ENTIRE RANGE) MRP ₹ 99 Vijetha Offer BUY 1 GET 1 FREE
BNATURAL JUICE 1LT MRP ₹ 140 Vijetha Offer BUY 1 GET 1 FREE
MINUTE MAID PET PULPY ORANGE 1LT MRP ₹ 90 Vijetha Offer ₹15 OFF ON MRP
SUNFEAST YIPPEE NOODLES ATTA 70G MRP ₹ 28 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST MOMS MAGIC CASHEW&ALMOND COOKIES 94.5G MRP ₹ 35 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST FANTASTIK FRUIT N NUT 34G MRP ₹ 50 Vijetha Offer BUY 1 GET 1 FREE
COLGATE STRONG TEETH 300G MRP ₹ 216 Vijetha Offer ₹41 OFF ON MRP
CINTHOL SOAP FRESH LIME 75G*4SET MRP ₹ 100 Vijetha Offer ₹15 OFF ON MRP
PARACHUTE COCONUT OIL 600ML MRP ₹ 305 Vijetha Offer ₹75 OFF ON MRP
PARACHUTE ADVANCED GOLD COCONUT HAIR OIL 500ML MRP ₹ 400 Vijetha Offer BUY 1 GET 1 FREE
ARIEL MATIC LIQUID TOP LOAD 4 LT POUCH MRP ₹ 879 Vijetha Offer ₹220 OFF ON MRP
ARIEL MATIC LIQUID FRONT LOAD 4 LT POUCH MRP ₹ 879 Vijetha Offer ₹250 OFF ON MRP
MANGALDEEP AGARBATHI SANDLE 160 STICKS MRP ₹ 120 Vijetha Offer BUY 1 GET 1 FREE
OFFERS VALID FROM 29th TO 31st MARCH 2025 ONLY. VISIT OUR STORE FOR MANY MORE OFFERS
Download App
Vijetha Supermarkets Pvt. Ltd.
Telangana • Andhra Pradesh
Maruthi Nagar, Opp. Y.v. Shiva Reddy House, Beside Mythrivanam Hotel,
Anantapur, Andhra Pradesh - 515001
vijethasupermarkets
VijethaSuperMarketsPvtLtd
SINCE 1999 IN CUSTOMER SEVICE

న్యూస్ బాక్స్

## రెడ్‌క్రాస్‌కు వైద్య పరికరాల విరాళం



పరికరాలను ప్రారంభిస్తున్న హుందాయ్ ప్రతినిధులు

అనంతపురం టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రక్తదానంచేసి ప్రాణాలు కాపాడుతున్న రెడ్‌క్రాస్ రక్తనిధికి హుందాయ్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేయూతనిచ్చింది. రూ. 20 లక్షలు విలువచేసే ప్లేట్‌లెట్ ఇంక్యుబేటర్, అజిటేటర్, పోర్టబుల్ బ్లడ్ కలెక్షన్ మానిటర్స్ తదితర ఆధునిక వైద్య పరికరాలను విరాళంగా అందజేశారు. శుక్రవారం హుందాయ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యాంగ్ యాంగ్‌డెక్, హెచ్‌ఆర్‌జీఏ కోఆర్డినేటర్ హోస్‌మిన్‌హో, హెచ్‌ఓడీ పీఎన్‌శ్రీనివాస్, సంస్థ కంపెనీ లాయర్ సింధూజ చేతుల మీదుగా వైద్యపరికరాలను అందజేసి ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ స్టేట్ ఆర్గనైజింగ్‌కమిటీ సభ్యుడు కాపు రామచంద్రారెడ్డి, జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, జిల్లా డ్రగ్స్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి,రెడ్‌క్రాస్ మేనేజర్ మోహన్‌క్రిష్ణ పాల్గొన్నారు.

### రేపటి పశువుల సంత బంద్

అనంతపురంరూరల్, మార్చి28(ఆంధ్రజ్యోతి): అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం నిర్వహించాల్సిన పశువుల సంత బంద్ చేయనున్నట్లు యార్డు ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

### రంజాన్ తోఫా పంపిణీ

అనంతపురం అర్బన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగను పురస్కరించుకొని పేద ముస్లిం కుటుంబాలకు బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రాచర్ల హరి తోఫా పంపిణీ చేశారు. శుక్రవారం ఆదర్శనగర్‌లోని తన నివాసంలో పేద ముస్లింలకు సరుకులు పంపిణీ చేశారు.

### ఉద్యోగాలకు ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): పలు సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి శుక్రవారం స్థానిక రామ్‌నగర్‌లోని నలంద డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. ఉద్యోగాలకు 94 మంది యువతీ, యువకులు ఎంపికయ్యారు. డీఆర్‌డీఏ-వెలుగు, సీడాప్ జేడీఎం సూర్యనారాయణ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ప్రతాపరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ కంపెనీలలో ఖాళీగా ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 156 మంది హాజరుకాగా 94మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

### ఆశ్రమానికి వితరణ

అనంతపురం కల్చరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): నగరంలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుపుతున్న పుట్టినిల్లు ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైర్ వితరణ చేశారు. నగరానికి చెందిన గుర్రం మహేష్, ఆయన సతీమణి మాధురి శుక్రవారం ట్రస్టు చైర్‌పర్సన్ నిర్మలా మురళిని కలిసి రూ.28వేలు విలువ చేసే వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు.

### నేడు సీపీఎం ఆధ్వర్యంలో సదస్సు

అనంతపురం కల్చరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): సీపీఎం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5.30 గంటలకు జిల్లా కేంద్రంలోని జడ్పీ హాల్‌లో నిర్వహించనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి నల్లప్ప శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. 'ట్రంప్ విధానాలు - భారతదేశంపై ప్రభావం' అనే అంశంపై సీపీఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు అరుణ్‌కుమార్ ప్రసంగిస్తారన్నారు.

### గడ్డివామి దగ్ధం

శింగనమల మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న జలాలపురం గ్రామం వెంకటేశ్వర్లు అనే రైతుకు చెందిన వరిగడ్డివామి దగ్ధం కావడంతో రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు పశువుల కోసం వరిగడ్డిని రూ.2 లక్షల పెట్టి కొనుగోలు చేశాడు. శుక్రవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది. దీంతో రైతు కన్నీరు మున్నీరుయ్యాడు.

### టీడీపీ కార్యాలయానికి నేడు భూమిపూజ

అనంతపురం అర్బన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం రోజు శనివారం స్థానిక శ్రీనగర్ కాలనీలో అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం భూమి పూజకు నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

### శివబాలయోగి ఆశ్రమంలో విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో శివబాలయోగి స్వామి

అనంతపురం కల్చరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): శివబాలయోగి మహరాజ్ స్వామి శివైక్యం చెందినరోజును పురష్కరించుకుని శుక్రవారం శారదానగర్‌లోని శివబాలయోగి ఆశ్రమంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివబాలయోగిస్వామి మూలవిరాట్‌కు భక్తులు సామూహిక పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ ఆవరణలో భక్తిగీతాలు ఆలపిస్తూ భజనలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన వినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షుడు దేవరాజు, కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి ప్రసాద్, లక్ష్మీనారాయణ, చెన్నకేశవులు, భానుప్రకాష్, నాగభూషణం, మహేష్‌బాబు, సత్యనారాయణ, సుబ్బారావు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

### హంద్రీనీవా డిప్యూటీ ఎస్‌ఈగా ఉమామహేశ్వరరావు

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా డిప్యూటీ ఎస్‌ఈగా ఉమామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి కడప జిల్లా పోరుమామిళ్లలో డీఈగా ఉన్న ఉమామహేశ్వరరావు ఉద్యోగోన్నతి పొంది అనంతపురం హంద్రీనీవా సుజల స్రవంతి పథకం డిప్యూటీ ఎస్‌ఈగా వచ్చారు. శుక్రవారం స్థానిక హెచ్చెల్సీ ఎస్‌ఈ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. హంద్రీనీవా ఎస్‌ఈ రాజాస్వరూప్‌కుమార్, ఈఈలు మురళీ, శ్రీనివాస నాయక్, సూపరింటెండెంట్ మల్లికార్జున, ఇంజనీర్లు ఆయనను సన్మానించారు.


ఉమామహేశ్వరరావును సన్మానిస్తున్న ఉద్యోగులు

# ఉలవల పంపిణీలో అక్రమాలపై విచారణ

● అధికారుల నియామకం ● వారం రోజుల్లో నివేదికలు సమర్పించాలని ఉత్తర్వులు

అనంతపురం అర్బన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): గడిచిన ఖరీఫ్‌లో సబ్సిడీ ఉలవ విత్తనాల పంపిణీలో అక్రమాలపై విచారణకు చర్యలు చేపట్టారు. ఉమ్మడి అనంత జిల్లాలో 80 శాతం సబ్సిడీతో ఉలవ విత్తనాలు పంపిణీ చేశారు. అనంతలో 9,720 క్వింటాళ్లు, శ్రీసత్యసాయి జిల్లాలో 14,484 క్వింటాళ్ల ఉలవ విత్తనాలను సబ్సిడీతో పంపిణీ చేశారు. ఇందులో కొందరు అధికారులు కుమ్మక్కై రైతుల పేర్లతో ఉలవ విత్తనాలను బయట మార్కెట్‌కు తరలించారన్న ఆరోపణలు వినిపించాయి. వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు సైతం ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో కమిషనర్ ఢిల్లీరావు విచారణకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ చేసేందుకు పక్క జిల్లా వ్యవసా యాధికారులను నియమించారు. వారం రోజుల్లో విచారణ పూర్తి చేసి, నివేదికలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో క్షేత్రస్థాయిలో ఉలవ పంపిణీపై విచారించేందుకు పెనుకొండ ఏడీఏ స్వయంప్రభ, హిందూపురం ఏఓ చైతన్య, మడకశిర ఏడీఏ కృష్ణమీనన్, మడకశిర ఏఓ ఎలిజబెత్, కదిరి ఏడీఏ సత్యనారాయణ, కొత్తచెరువు ఏఓ శ్రీవాణి, ధర్మవరం ఏడీఏ కృష్ణయ్య, ఏఓ మంజులతను నియమించారు. శ్రీసత్యసాయి జిల్లాలో విచారించేందుకు అనంతపురం జిల్లా భూసార సంరక్షణా విభాగ డీడీఏ శివప్రసాద్, ఏఓ అర్చనాదేవి, ఎఫ్‌సీఓ ల్యాబ్ ఏఓ ఆదిలక్ష్మి, భూసార పరీక్షా కేంద్రం ఏడీఏ రోజాపుష్పలత, ఏఓ ఉమామహేశ్వరి, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏలు పద్మలత, శైలజాకుమారి, క్రిమిసంహారక మందుల పరీక్షాకేంద్రం ఏఓ జ్యోత్స్నను నియమించారు. ఉమ్మడి జిల్లాల జేడీఏలు విచారణ బృందాలకు పలు మండలాలను కేటాయించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒక్కో బృందం 150 మంది రైతులను క్షేత్రస్థాయిలో సబ్సిడీ ఉలవ పంపిణీపై విచారించాలని ఆదేశించారు. వారం రోజుల్లో విచారణ పూర్తి చేసి, నివేదికలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ మేరకు ఆయా విచారణాధికారులు ఏయే మండలాల్లో క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలన్నది నిర్ణయించారు. త్వరలోనే అధికారులు విచారణ చేయనున్నారు.

# డాక్టర్లు సమయపాలన పాటించాల్సిందే


సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు

అనంతపురం టౌన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): డాక్టర్లు, సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించి సకాలంలో రోగులకు వైద్యసేవలు అందించాలని జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునరెడ్డితో కలిసి హెచ్‌ఓడీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐవీఆర్‌ఎస్ సర్వే చేస్తూ.. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది పనితీరుపై రోగుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అందులో మనపనితీరు పట్ల చాలామంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మరింత బాధ్యతగా పనిచేస్తూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది విధులపై హెచ్‌ఓడీలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డ్యూటీలకు డుమ్మాకొట్టేవారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామని హెచ్చరించారు. ఇక నుంచి అందరూ చిత్తశుద్ధితో పనిచేసి ఆసుపత్రికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ టెనిడిక్టాతో పాటు పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

### 8న ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సు

అనంతపురం విద్య, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సు ఏప్రిల్ 8న అనంతపురంలో నిర్వహించనున్నట్లు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున పేర్కొన్నారు. సీపీఐ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మల్లికార్జున మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా ప్రకటించిందన్నారు. అనంతపురం జిల్లాలో మామిడి, అరటితోపాటు, పూలు, కూరగాయలు ఎక్కువగా పండిస్తున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బండి రామకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సాంకేతిక గతిని మార్చిన కృత్రిమ మేధ: వీసీ


మాట్లాడుతున్న వీసీ అనిత

అనంతపురం సెంట్రల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధస్సు(ఏఐ) రాకతో సాంకేతిక గతి మారిందని ఎస్కేయూ ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ అనిత పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అంశంపై నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించారు. మూడు రోజులపాటు ఏర్పాటుచేసిన వర్క్‌షాప్‌ను వీసీ అనిత, కీనోట్ స్పీకర్‌గా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

### చీనీ కాయలు టన్ను రూ.22 వేలు

అనంతపురంరూరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్టంగా రూ.22,120, కనిష్టంగా రూ.4వేలు అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. సరాసరి రూ.13వేలు పలికాయని వివరించారు. మార్కెట్‌కు మొత్తంగా 767 టన్నుల చీనీకాయలు వచ్చాయని పేర్కొన్నారు.

### టమోటా కిలో రూ.9

అనంతపురంరూరల్, మార్చి28(ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్టంగా రూ.9తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం మార్కెట్‌కు 120 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు.

### బస్సు క్లీనర్ ఆత్మహత్య

అనంతపురం క్రైం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలో నివాసముంటున్న బస్సు క్లీనర్ ఆత్మహత్య చేసుకున్నాడు. కొడిమికి చెందిన నాగముని(59) రూట్స్ పబ్లిక్ స్కూల్‌లో బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా కంటి సమస్య బాధపడుతుండేవాడు. గురువారం అర్ధరాత్రి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### పన్నుల శాఖలో ఐదుగురికి ఉద్యోగోన్నతి

అనంతపురం క్రైం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): పన్నుల శాఖలో ఐదుగురు సీనియర్ అసిస్టెంట్లకు గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ఆఫీసర్(జీఎస్‌టీఓ)లో ఉద్యోగోన్నతి లభించింది. కళ్యాణదుర్గం సర్కిల్‌లో పనిచేస్తున్న కొండా క్రిష్ణమూర్తి, మారుతీప్రసాద్‌నాయుడు, ఉమామహేశ్వరప్రసాద్, గుంతకల్లు సర్కిల్‌లో పనిచేస్తున్న రాఘవేంద్రరెడ్డి, అనంతపురం సర్కిల్-2 శ్రీమతి జీఎస్‌టీఓగా ఉద్యోగోన్నతి పొందారు. ఇదివరకు ఈ పోస్టును ఏసీటీఓగా పిలిచేవారు.

### విద్యార్థులు పరిశోధన దృష్టి కలిగి ఉండాలి

అనంతపురంరూరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోపాటు పరిశోధనా దృష్టి కలిగి ఉండాలని జేఎన్‌టీయూఏ ప్రొఫెసర్ శివకుమార్ అన్నారు. శుక్రవారం పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ విభాగాల ఆధ్వర్యంలో సంగ్యాన్-2కే25పేరిట రెండు రోజుల పాటు జాతీయ సాంకేతిక సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ పల్లె కిశోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ఏఓ మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, దిలీప్‌వెంకటకుమార్, అవనిజా, ధరణి కుమార్, బాబా, శ్రావణి పాల్గొన్నారు.

### బహుముఖ ప్రజ్ఞాశాలి పుట్టపర్తి నారాయణాచార్యులు

అనంతపురం కల్చరల్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : బహుముఖ ప్రజ్ఞాశాలి పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు అని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవాసంస్థ అధ్యక్షుడు టీవీ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నారాయణాచార్యులు 111వ జయంతిని పురస్కరించుకుని ఆ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విశాలాంధ్ర బుక్‌హౌస్‌లో పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్‌కేపీ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సాహితీకారులు రామలింగయ్య, కృష్ణమూర్తి, ఈరన్న, చెట్ల ప్రవీణ్, జయరాముడు, శ్రీనివాసులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

### మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాలకు న్యాయం


మాట్లాడుతున్న డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి

అనంతపురం క్రైం, మార్చి 28 (ఆంధ్రజ్యోతి) : కోర్టుల లో పెండింగ్‌లో ఉన్న కేసుల లో మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాలకు న్యాయం జరిగేలా పరిష్కరించే వీలుంటుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్‌యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన న్యాయవాదులకు మీడియేషన్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా చివరిరోజు వివిధ అంశాలపై మధ్యవర్తిత్వం అంశానికి సంబంధించి పలు సూచనలు చేశారు.

### 18 మందిపై కేసు

గార్లదిన్నె, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండకింద కల్లూరులో గ్రామంలో గురువారం జరిగిన ఘర్షణలో 18 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్‌గౌస్‌బాషా తెలిపారు. ఈనెల 11న గ్రామంలో సుంకులమ్మ జాతర సందర్భంగా బేడ, బుడగ సంఘం కులస్థులు ఫ్లెక్సీ విషయంలో గొడవ పడ్డారు. గురువారం ఇరువర్గాలు ఘర్షణకు పడి నలుగురుకి గాయాలయ్యాయి. దీంతో ఇరువర్గాలకు చెందిన 18 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గార్లదిన్నె, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో భాస్కర్ (42) అనే వ్యక్తి పెట్రోల్ పోసుకుని శుక్రవారం నిప్పటించుకుని ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన చుట్టు పక్కల వారు, కుటుంబ సభ్యులు మంటలను ఆదుపు చేశారు. అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కారణాలు తెలియాల్సి ఉంది.

### గడువు మూడు రోజులే..

అనంతపురం క్రైం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఇంటి, ఖాళీ స్థలాల పన్నుపై బకాయి మొత్తం ఒకే సారిచెల్లిస్తే అపరాధ రుసుము(వడ్డీ)పై 50 శాతం మాఫీ చేసినట్లు ప్రకటించడంతో పన్ను చెల్లింపు విషయంలో ఆసక్తి చూపారు. చివరి మూడు రోజులే గడు వు ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ బాలస్వామి సూచించారు. ఈనెల 30, 31తేదీలలో ఉగాది, రంజాన్ పండుగల సందర్భాలలోనూ ప్రత్యేక కౌంటర్లు తెరిచినట్లు తెలిపారు.

### రోడ్డు ప్రమాదాలు ఆందోళనకరం : కలెక్టర్

అనంతపురం టౌన్/రూరల్, మార్చి28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయనీ, వాటి నివారణకు చిత్తశుద్ధితో వ్యవహరించాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గుర్తించిన 37 బ్లాక్‌స్పాట్ల వద్ద సీసీ కెమెరాలు, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో కొత్తగా ఆరు సిగ్నల్ పాయింట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.

**విద్యుత్ ప్రమాదాలపై లఘుచిత్రాలు**

విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం రూపొందించిన లఘుచిత్రాల సీడీలను కలెక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్‌ఈ శేషాద్రిశేఖర్, వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ, విజిలెన్స్ సీఐ విశ్వనాథ్ పాల్గొన్నారు.

### స్నాతకోత్సవానికి ప్రత్యేక కమిటీలు

అనంతపురం సెంట్రల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ 14వ వార్షికోత్సవ వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని వీసీ ప్రొఫెసర్ సుదర్శనరావు పేర్కొన్నారు. శుక్రవారం వేడుకల నిర్వహణకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అనుమతి కోసం సభ్యులతో చర్చించామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ క్రిష్ణయ్య, ఓఎస్డీ టూ వీసీ దేవన్నతోపాటు పలువురు డైరెక్టర్లు పాలల్గొన్నారు.

### పోలీసు శాఖకు డ్రోన్ కెమెరాల అందజేత

అనంతపురం క్రైం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): తాడిపత్రికి చెందిన ఆర్జాస్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.18.17లక్షల విలువైన 10 డ్రోన్ కెమెరాలను అందజేసింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్పీ జగదీష్ సంస్థ ప్రతినిధులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ... డ్రోన్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెడతామన్నారు. కార్యక్రమంలో ఆ సంస్థ ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ హెడ్ నరేందర్, అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్, సైబర్ విభాగం సీఐ షేక్ జాకీర్ పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి: సీపీఎం

అనంతపురంరూరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): సర్దుబాటు, ట్రూఆప్ పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్, జిల్లా కార్యదర్శి నల్లప్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జేఎన్‌టీయూ రోడ్డులోని విద్యుత్ శాఖ ఎస్‌ఈ కార్యాలయం ఎదుట సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్‌మీటర్లు, సెకీ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాంభూపాల్, నల్లప్ప మాట్లాడుతూ.. గతంలో జగన్ ప్రభుత్వం సెకీ, ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. నేడు ప్రజలపై రూ.16వేల కోట్లు భారం మోపారని తెలిపారు. అనంతరం ఈఈ జేవీ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగేంద్ర, బాల రంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, సావిత్రమ్మ, కృష్ణమూర్తి, రామిరెడ్డి, వెంకటనారాయణ, ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్, వెంకటేష్, జీవా పాల్గొన్నారు.

● శింగనమల: విద్యుత్ ట్రూఅప్ సర్దుపాటు చార్జీలను రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు శుక్రవారం విద్యుత్ సమస్యలపై శింగనమల సబ్‌స్టేషన్ వద్ద నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు, తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొండారెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణరెడ్డి, సూర్యప్రకాశ్, సుంకన్న పాల్గొన్నారు.


విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

### జవాబుదారీగా పని చేయండి : పరిటాల సునీత


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు ఇస్తున్న విద్యుత్‌శాఖ షిఫ్ట్ ఆపరేటర్లు

అనంతపురంరూరల్,మార్చి28(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఉన్న ప్రజలకు, రైతులకు జవాబుదారీగా పనిచేయాలని సబ్‌స్టేషన్ నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్లలో ఆపరేటర్లకు ఆమె నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉంటాయని, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా అది పరిష్కారమయ్యే వరకు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పాములరాయి రఘు, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

### పెద్దారెడ్డి ఇంటిని ఎందుకు కూల్చకూడదు?: జేసీపీఆర్



మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

అనంతపురం అర్బన్, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి, ఇల్లు కట్టుకున్నాడనీ, దానిని ఎందుకు కూల్చకూడదని మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మను జేసీ ప్రభాకర్‌రెడ్డి కలిసి, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టుకున్న విషయంపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి 6 సెంట్లు కొనుగోలు చేసి, 4 సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి, ఇల్లు కట్టుకున్నాడన్నారు. 8 నెలలుగా ఆధారాలతో అర్జీలు ఇస్తున్నాననీ, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అందుకే జాయింట్ కలెక్టర్‌కు ఆధారాలతో రికార్డులు అందజేశానన్నారు. కక్ష సాధింపుతో తమపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి విడదల రజని మాట్లాడుతున్నారనీ ఇది సరికాదన్నారు. తప్పులు చేశారు కాబట్టే అనుభవిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో తాము ఎలాంటి తప్పులు చేయకపోయినా 103 అక్రమ కేసులు బనాయించారన్నారు. చట్టం ప్రకారమే వైసీపీ తప్పులను ఎత్తిచూపుతుంటే దానిని కూడా కక్ష సాధింపు అంటే ఎలాగని నిలదీశారు. తాను ఇచ్చిన ఫిర్యాదును పది రోజుల్లో పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారని ఆయన వివరించారు.

### స్థానిక సంస్థల్లో వైసీపీకి తిరుగులేని మెజార్టీ : అనంత

అనంతపురం క్రైం,మార్చి28(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో వైసీపీకి తిరుగులేని మెజార్టీ ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంతవెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక నేపథ్యంలో అనంతపురంలో జడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో అనంతవెంకటరామిరెడ్డి ఆమెను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీకి బలమున్నా ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తోందన్నారు. రామగిరి, గాండ్లపెంటలలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికల జరగకుండా చేయడం దురదృష్టకరమన్నారు. సత్యసాయి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రశ్నించారు.

### 'మేయర్‌ను ఇస్లాం నుంచి బహిష్కరించాలి'

అనంతపురం అర్బన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఇఫ్తార్ విందుకు వెళ్లవద్దంటూ ఇస్లాం మతానికి వ్యతిరేకంగా మాట్లాడిన మేయర్ వసీంను ఇస్లాం మతం నుంచి బహిష్కరించాలని టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ నాయకులు జేఎం బాషా, ఖలందర్ మీడియాతో మాట్లాడారు. మతసామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ఇఫ్తార్ విందుకు వెళ్లవద్దని వసీం మాట్లాడటం ఏమిటని నిలదీశారు. అల్లాకు, ముస్లిం వర్గానికి తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అవగాహన రాహిత్యంతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలని వసీంకు హితవు పలికారు.

### ఘనంగా అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాల వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

అనంతపురం సెంట్రల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాల వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్ రామకృష్ణారెడ్డి, పాఠశాల చైర్మన్ అనంతరాముడు ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ రమేష్ నాయుడు, పాఠశాల సీఈఓ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు షాలిని పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయికి రెండు జట్ల ఎంపిక

అనంతపురం కల్చరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): యురేకా సైన్స్ ఎక్స్‌పో-2025 రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతులకు జిల్లా నుంచి రెండు జట్లు ఎంపికయ్యాయి. జన విజ్ఞాన వేదిక(జేవీవీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యురేకా సైన్స్ ఎక్స్‌పో-2025 పేరుతో ఇటీవల ఆన్‌లైన్‌లో 'సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం - సుస్థిర అభివృద్ధి, మూఢనమ్మకాలు - శాస్త్రీయ దృక్పథం' అనే అంశాలపై నిర్వహించింది. ఇందులో భాగంగా 'పర్యావరణం - సుస్థిర అభివృద్ధి' అనే అంశంపై ప్రయోగం చేసిన లక్ష్మీ సినర్జీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు లహరి, యశస్విని, ప్రహర్ష, అలాగే 'మూఢనమ్మకాలు - శాస్త్రీయ దృక్పథం' అనే అంశంపై ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు అమృత వర్షిని, మౌనిక, గౌసపీర్ రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతులకు ఎంపికైనట్లు జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగరాధ్యక్షుడు రామిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

క్రైం కార్నర్

## పేట్రేగిపోయిన దొంగలు

● పలువురి పొలాల్లో కేబుల్‌వైరు చోరీ


కేబుల్ వైరు కత్తిరించుకెళ్లిన దృశ్యం

యాడికి, మార్చి28(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయలచెరువు, పెద్దపేట గ్రామాల పరిధిలో గురువారం రాత్రి దొంగలు పేట్రేగిపోయారు. పలువురు రైతుల పొలాల్లో కేబుల్ వైరు అపహరించుకెళ్లారు. పరిమి చరణ్ అనే రైతుకు చెందిన నాలుగు వ్యవసాయ బోరుబావుల వద్ద సుమారు 100 మీటర్ల కేబుల్ వైరును కత్తిరించుకెళ్లినట్లు బాధిత రైతు తెలిపారు. దీని విలువ రూ.10 వేలు ఉంటుందన్నారు. సమీపంలోని 8 మంది రైతుల బోరుబావుల కేబుల్ వైరు కూడా దొంగలు కత్తిరించుకెళ్లినట్లు తెలిసింది. పంటలు పండక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో చోరీల కారణంగా మరింత నష్టపోతున్నామని దొంగలు ఆవేదన చెందుతున్నారు. జనవరి నుంచి పరిమి చరణ్ వ్యవసాయ బోరుబావుల వద్దే ఎనిమిది సార్లు కేబుల్‌వైరు చోరీ చేసినట్లు రైతు వాపోయాడు. దీంతో బోరుబావుల వద్ద సీసీ కెమెరాలు అమర్చినా దొంగలు యథేచ్ఛగా కేబుల్‌వైరు చోరీ చేస్తున్నారని ఆవేదన చెందాడు. వీటిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టడం లేదని వాపోయాడు. పోలీసులు స్పందించి కేబుల్‌వైరు దొంగలపై చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

మడ్డిపల్లిలో..

పుట్లూరు(ఆంధ్రజ్యోతి): మండలంలోని మడ్డిపల్లి శివారులో ఏడుగురు రైతులకు సంబంధించి వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్‌వైర్లను శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో వైర్లను కట్‌చేసి ఎత్తుకెళ్లారు. ఒక్కో రైతు పొలంలో సుమారు 10 మీటర్ల మేర కట్‌చేసి, ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. వీటిపై పోలీసులకు రైతులు ఫిర్యాదు చేయలేదు.

## ఈతకెళ్లి యువకుడి మృతి


భరత్ (ఫైల్)

కణేకల్లు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లికి చెందిన భరత్(19) శుక్రవారం ఈతకెళ్లి మృతిచెందాడు. శ్రీనివాసులు, పార్వతి దంపతుల రెండో కుమారుడు భరత్ మిత్రులతో కలిసి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలోకి ఈతకెళ్లాడు. ఈతలో భాగంగా గట్టుపై నుంచి బావిలోకి దూకిన భరత్ పైకి రాలేదు. మిత్రులు గాలిస్తుండగా.. కాసేపటికి శవమై తేలాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టంకి తరలించారు.

## గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య

సోమందేపల్లి, మార్చి28(ఆంధ్రజ్యోతి): మండలంలోని చాకర్లపల్లి వద్ద రైలు కిందపడి గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని గుర్తించారు. దేహం ఛిద్రమైంది. యువకుడి వయసు 20 ఏళ్లు ఉంటుందనీ, నీలి రంగు షర్టు ధరించి ఉన్నాడని తెలిపారు. ఆచూకీ తెలిస్తే సోమందేపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

## 6న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం

● 7న శ్రీరామ పట్టాభిషేకం

తిరుమల, మార్చి28(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామనవమి ఆస్థానం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతారామలక్ష్మణ సమేత హనుమంత స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనంపై శ్రీరాముడు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 9 నుంచి 10 గంటల మధ్య ఆలయంలోని బంగారు వాకిలి వద్ద శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహిస్తారు. ఇక, 7వ తేది రాత్రి 8 నుంచి 9 గంటల మధ్య బంగారు వాకిలి వద్ద ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. కాగా, ఏప్రిల్ నెలలో 10 నుంచి 12వ తేదీ వరకు వసంతోత్సవాలు, 12న పౌర్ణమి గరుడసేవ, తుంబురతీర్థ ముక్కోటి, 23న భాష్యకార్ల ఉత్సవం, 30న అక్షయతృతీయ వంటి పర్వదినాలనూ నిర్వహించనున్నారు.

## సబ్సిడీ ఉలవ పంపిణీలో అక్రమాలపై విచారణ

● అధికారుల నియామకం

● వారం రోజుల్లో నివేదికలు సమర్పించాలని ఉత్తర్వులు

అనంతపురం అర్బన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): 2024-25 ఖరీఫ్‌లో సబ్సిడీ ఉలవ విత్తనాల పంపిణీలో అక్రమాలపై విచారణకు చర్యలు చేపట్టారు. ఉమ్మడి అనంత జిల్లాలో 80 శాతం సబ్సిడీతో ఉలవ విత్తనాలు పంపిణీ చేశారు. అనంతలో 9,720 క్వింటాళ్లు, శ్రీసత్యసాయి జిల్లాలో 14,484 క్వింటాళ్ల ఉలవ విత్తనాలను సబ్సిడీతో పంపిణీ చేశారు. ఇందులో కొందరు అధికారులు కుమ్మక్కై రైతుల పేర్లతో ఉలవ విత్తనాలను బయట మార్కెట్‌కు తరలించారన్న ఆరోపణలు వినిపించాయి. వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు సైతం ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో కమిషనర్ ఢిల్లీరావు విచారణకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ చేసేందుకు పక్క జిల్లా వ్యవసాయాధికారులను నియమించారు. వారం రోజుల్లో విచారణ పూర్తి చేసి, నివేదికలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో క్షేత్రస్థాయిలో ఉలవ పంపిణీపై విచారించేందుకు పెనుకొండ ఏడీఏ స్వయంప్రభ, హిందూపురం ఏఓ చైతన్య, మడకశిర ఏడీఏ కృష్ణమీనన్, మడకశిర ఏఓ ఎలిజబెత్, కదిరి ఏడీఏ సత్యనారాయణ, కొత్తచెరువు ఏఓ శ్రీవాణి, ధర్మవరం ఏడీఏ కృష్ణయ్య, ఏఓ మంజులతను నియమించారు. శ్రీసత్యసాయి జిల్లాలో విచారించేందుకు అనంతపురం జిల్లా భూసార సంరక్షణా విభాగ డీడీఏ శివప్రసాద్, ఏఓ అర్చనాదేవి, ఎఫ్‌సీఓ ల్యాబ్ ఏఓ ఆదిలక్ష్మి, భూసార పరీక్షా కేంద్రం ఏడీఏ రోజాపుష్పలత, ఏఓ ఉమామహేశ్వరి, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏలు పద్మలత, శైలజాకుమారి, క్రిమిసంహారక మందుల పరీక్షాకేంద్రం ఏఓ జ్యోత్స్నను నియమించారు. ఉమ్మడి జిల్లాల జేడీఏలు విచారణ బృందాలకు పలు మండలాలను కేటాయించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒక్కో బృందం 150 మంది రైతులను క్షేత్రస్థాయిలో సబ్సిడీ ఉలవ పంపిణీపై విచారించాలని ఆదేశించారు. వారం రోజుల్లో విచారణ పూర్తి చేసి, నివేదికలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ మేరకు ఆయా విచారణాధికారులు ఏయే మండలాల్లో క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలన్నది నిర్ణయించారు. త్వరలోనే ఆయా అధికారులు విచారణ చేయనున్నారు.



# పాడికీ వేడి ముప్పు..!

వేసవిలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం

● నిర్లక్ష్యం చేస్తే మరణించే అవకాశం

● సకాలంలో రక్షణ చేపట్టాలంటున్న పశువైద్యాధికారులు


చెట్టు నీడన కట్టేసిన గేదెలు

కదిరి అర్బన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నం సమయంలో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఎక్కడ వడదెబ్బ బారిన పడతామోనని బెంబేలెత్తుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చినా.. ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మనుషులకు ఇవన్నీ సాధ్యపడుతున్నాయి. మరి.. పాడి పశువుల పరిస్థితి ఏంటి? ఇవి కూడా ఎండ వేడిమికి వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని పశువైద్యాధికారులు చెబుతున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే పాడి పశువులు మృతిచెందే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### తగ్గనున్న పాల దిగుబడి

గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 60నుంచి 70శాతం మంది రైతులు పంటల సాగుతోపాటు పాడిపై దృష్టి సారిస్తారు. పాడి పశువుల సంరక్షణలో మెలకువలు తెలియక, వాటి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోక నష్టాల పాలవుతుంటారు. పాడి పశువులకు వడదెబ్బ తగిలితే పాల దిగుబడి తగ్గుతుందని పశువైద్యులు చెబుతున్నారు. పాడి పశువులు యదకు వచ్చే పరిస్థితులు కనిపించవనీ, చుడి కట్టే అవకాశాలుండవని వారు పేర్కొంటున్నారు. వేసవిలో పాడి ఆవులు, గేదెల సంరక్షణలో రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే వడదెబ్బ బారినపడి, పశువుల ప్రాణాలు కోల్పోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

### జాగ్రత్తలు ఇవీ..

వేసవిలో పశువులు తాగే నీరు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. సహజంగా వేసవిలో నీటి వనరులు తగ్గి నిలువ ఉండే నీరు మురికిగా, ఆకుపచ్చగా మారుతుంది. పశువులు ఈ నీటిని తాగితే వ్యాధికారక క్రిములు శరీరంలో చేరుతాయి. వ్యాధులకు కారణమవుతాయి. పశువులు తాగేందుకు స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. రోజులో కనీసం రెండు, మూడుమార్లు నీటిని అదించాలి. ఆరుబయట తొట్టిలో పగలు నిలువ ఉన్న నీరు ఎండకు వేడెక్కుతాయి. నీడ ప్రాంతంలో నిలువ ఉంచిన చల్లని నీటిని మాత్రమే పశువులకు తాగించాలి. ఆవులతో పోల్చితే గేదెలు ఎక్కువ నీటిని తాగుతాయి. వాతావరణ ఉష్ణోగ్రత, గాలిలో తేమ, పశువు వయసు బట్టి రోజుకు దాదాపు 25 లీటర్ల నీరు అవసరం.


ఆవును నీటితో కడుగుతున్న మహిళా రైతు

### ఇలా.. తెలుసుకోవాలి..

పశువులకు వడదెబ్బ తలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యులు సూచిస్తున్నారు. పశువుల పాక చుట్టూ పాత గోనె సంచులు కట్టి వాటిని అప్పుడప్పుడు తడుపుతూ ఉండాలి. పైకప్పును టెంకాయ పట్టలు, కానుగ ఆకులతో కప్పాలి. పశువులను ఉదయం, సాయంత్రం చల్లటి వాతావరణంలో మేత కోసం తిప్పాలి. వీలైనంత వరకు పచ్చని మేత ఇవ్వాలి. వడదెబ్బ బారిన పడిన పశువుల లక్షణాలను పరిశీలిస్తే శరీర ఉష్ణోగ్రత 101 నుంచి 108 డిగ్రీల వరకు పెరుగుతుంది. పశువులు నడిచేటపుడు తూలుతాయి. శ్వాస ఎక్కువగా తీసుకుంటుంటాయి. చాలా నీరసంగా కనిపిస్తాయి. చర్మం ఎండిపోతుంది. పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. ఈ లక్షణాలుంటే వడదెబ్బ తగిలిందని గ్రహించాలి.

### ప్రథమ చికిత్స

వడదెబ్బకు గురైన పశువులను వెంటనే చల్లని గాలి వీచే ప్రదేశంలోకి తీసుకెళ్లి శరీర ఉష్ణోగ్రతలు తగ్గించడానికి పలుమార్లు నీటితో కడగాలి. నీటితో తడిపిన గోనెసంచెను దానిపై కప్పాలి. తక్షణం పశువైద్యులను సంప్రదించి, గ్లూకోజ్ సిలెన్, సోడియం క్లోరైడ్ అందించాలి. వైద్యుల పర్యవేక్షణలో శరీర ఉష్ణోగ్రతలు తగ్గించడానికి చికిత్స చేయించాలి.

### రక్షణ చర్యలు చేపట్టాలి



వేసవిలో పాడి పవువులకు వడదెబ్బ తగలకుండా వీలైనంతవరకు రక్షణ చర్యలు తీసుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు, గాలి ప్రసరణ తక్కువగా ఉండడం, షెడ్లలో ఎక్కువ పశువులు ఉండడం కారణంగా ఉక్కపోత, నీటి సౌకర్యం తక్కువగా ఉండడం వలన పశువులు వడదెబ్బ బారిన పడతాయి. ఆవుల కంటే గేదెలు వడదెబ్బ బారిన పడే అవకాశాలు ఎక్కువ. గేదెలు నల్లగా ఉండడం కారణంగా వాటిపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పశువులను రోజుకు రెండు మూడుమార్లు కడగాలి. వేసవిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గడం కారణంగా ఇతర సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంది. కావున వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.

– శ్రీనివాసరెడ్డి, పశు సంవర్ధక శాఖ ఏడీ, కదిరి

## తెలంగాణ ప్రజలకు మంచి దర్శనం చేయిస్తున్నారు

● చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి


ఆలయం ముందు పట్నం మహేందర్‌రెడ్డి

తిరుమల, మార్చి28(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు తీసుకుని టీటీడీ మంచి దర్శనం చేయిస్తోందని ఆ రాష్ట్ర శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి సంతోషం వ్యక్తంచేశారు. తిరుమల శ్రీవారిని శుక్రవారం ఉదయం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై ఈనెల 24వ తేదీ నుంచి దర్శనం కల్పిస్తుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలు కూడా చాలా ఆనందంగా ఉన్నారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఇంకా అభివృద్ధి చెందాలని, స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నట్టు చెప్పారు.

# వట్టిపోతున్న ఆశలు..!

● మూడేళ్లుగా కాలువకు నీరు బంద్

● ప్రశ్నార్థకంగా 4 వేల ఎకరాల ఆయకట్టు

● అడుగంటుతున్న బోరుబావులు

● 17 గ్రామాల్లో తాగునీటి ఎద్దడికి అవకాశం


29వ డిస్ట్రిబ్యూటరీ కాలువ

పుట్లూరు, మార్చి28(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలకుల పాపం.. రైతులకు శాపంగా మారింది. కాలువను ఎండబెట్టి, ఆయకట్టును ప్రశ్నార్థకంగా చేశారు. మండలంలోని సుబ్బరాయసాగర్ డ్యాం నుంచి ప్రారంభమయ్యే 29వ డిస్ట్రిబ్యూటరీ కాలువకు మూడేళ్లుగా నీరు విడుదల చేయలేదు. దీంతో ఆయకట్టులో పంటల సాగు కష్టమవుతోంది. బోర్లలో భూగర్భ జలమట్టం తగ్గిపోయి, సాగు, తాగునీటి కష్టాలు తలెత్తుతున్నాయి. కొత్త ప్రభుత్వమైనా కనికరించకపోతుందా అని అన్నదాతలు ఆశగా చూస్తున్నారు.

### వైసీపీ పాలకుల నిర్లక్ష్యం

సుబ్బరాయసాగర్ నుంచి 29వ డిస్ట్రిబ్యూటరీ కాలువ మొదలవుతుంది. కాలువ కింద పుట్లూరు, యల్లనూరు మండలాల పరిధిలో 4 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఏటా కాలువకు హెచ్చెల్సీ నీరు విడుదల చేసేవారు. తద్వారా ఆయకట్టులో రైతులు పంటలు పండించుకునేవారు. తాగునీటికి కూడా ఇబ్బంది ఉండేది కాదు. 2019లో వైసీపీ అధికారం చేపట్టాక కాలువకు నీటి విడుదలపై నిర్లక్ష్యం చేశారు. మూడేళ్లపాటు చుక్క కూడా నీరు వదల్లేదు. దీంతో కాలువ వట్టిపోయింది. ఆయకట్టు భూముల్లో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. కాలువ పరిధి గ్రామాల్లో భూగర్భ జలమట్టం పడిపోతోంది. దీంతో బోరుబావులు ఎండిపోతున్నాయి. గత మూడేళ్లలో వర్షాలతోనే బోర్లు కొంతమేర రీచార్జ్ అయి, అరకొరగా నీరు వస్తోంది. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు విపరీతంగా నమోదవుతుండడంతో అరకొర నీటితో పంటలకు తడులు ఇవ్వడం కష్టమవుతోందని రైతులు వాపోతున్నారు. సుబ్బరాయసాగర్ డ్యాంలోకి అరకొరగా వచ్చిన నీటినే తాగునీటి అవసరాల కోసం పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీంతో 29వ డిస్ట్రిబ్యూటరీకి నీటిని విడుదల చేస్తారని ఆశపడిన రైతులకు చుక్కెదురైంది. కనీసం ఈ ఏడాదైనా నీరు విడుదల చేస్తే బోర్లు రీచార్జ్ అవుతాయన్న ఆశలు ఆవిరయ్యాయి. బోర్లలో అరకొరగా వచ్చే నీటితోనే పంటలకు తడులు అందిస్తున్నామని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం పంటలు ఎండుముఖం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రశ్నార్థకం

సుబ్బరాయసాగర్ కుడివైపున ఉన్న 29వ డిస్ట్రిబ్యూటరీ కాలువ కింద సుమారు 4 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో అరటి, దానిమ్మ, మొక్కజొన్న, చీనీ, బొప్పాయి తదితర పంటలు సాగుచేసుకుంటున్నారు. ఈ కాలువ కింద ముఖ్యంగా అరటి ఎక్కువగా పెట్టారు. వేసవిలో అరటికి ఎక్కువ తడులు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో బోర్లలో అరకొరగా వచ్చే నీటితో పంటను కాపాడుకోలేకపోతున్నామని రైతులు దిగులు చెందుతున్నారు. కడవకల్లు, ఓబులాపురం, దోసలేడు, చెర్లోపల్లి, కొండుగారికుంట, రంగరాజుకుంట, కుమ్మనమల, రంగమనాయునిపల్లి తదితర గ్రామాల్లో అరటి ఎక్కువగా సాగుచేస్తున్నారు. బోర్లలో నీరు అడుగంటి, పంటలకు తడులు అందక ఎండుముఖం పడుతున్నాయి. వాటితో పాటు గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తుతోంది. కొత్త ప్రభుత్వమైనా 29వ డిస్ట్రిబ్యూటరీకి నీరు వదిలి, పంటలను బతికించాలని రైతులు కోరుతున్నారు.

### నీరు వస్తే బోర్లు రీచార్జి అవుతాయి



కాలువకు నీరు వస్తే వ్యవసాయ బోర్లు రీచార్జి అవుతాయి. బోర్లలో ప్రస్తుతం అరకొరగా నీరు వస్తోంది. మూడేళ్ల నుంచి కాలువకు నీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది అరటితోటల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.

– గోవిందు, చెర్లోపల్లి, పుట్లూరు మండలం

### తాగునీటి సమస్య తలెత్తే అవకాశం



కాలువకు మూడేళ్లపాటు నీరివ్వకపోవడంతో ఈ ఏడాది తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. వెంటనే 29వ డిస్ట్రిబ్యూటరీ కాలువకు నీరు విడుదల చేయాలి. లేకపోతే బోర్లు అడుగంటిపోయి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయి. గతంలో వర్షాలు సమృద్ధిగా రావడంతో ఇబ్బందిలేదు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఇబ్బంది తలెత్తింది. – ఓబన్న, కుమ్మనమల, పుట్లూరు మండలం

## దళారులు లేకుండా పంట విక్రయం

● రైతు ఉత్పత్తి సంఘాలతో ఎన్నో ప్రయోజనాలు

● భారత తోటల యాజమాన్య సంస్థ అధ్యాపకులు


రైతులతో ఐఐపీఎం అధ్యాపకులు నరేందర్, రసూల్

కూడేరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): తాము పండించిన పంటలను దళారుల అవసరం లేకుండా రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా మార్కెట్‌లో అమ్ముకోవచ్చనని బెంగళూరుకు చెందిన భారత తోటల యాజమాన్య సంస్థ (ఐఐపీఎం) అధ్యాపకులు డా.నరేందర్, డా. రసూల్ పేర్కొన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం రైతులకు గ్రేడింగ్, బ్రాండింగ్, వాల్యూఎడిషన్, మార్కెటింగ్ విధానాలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐపీఎం అధ్యాపకులు మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేసుకుని, తద్వారా పంట ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌లో ఎలా విక్రయించుకోవాలో వివరించారు. జిల్లాలో వేరుశనగతోపాటు ఉద్యాన పంటలు అధికంగా పండిస్తారని, దళారీలు లేకుండా నేరుగా వివిధ ప్రాంతాల్లోని మార్కెట్లకు ఎగుమతి చేసుకోవడం వల్ల అధిక ధరలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓ విజయ్ కుమార్ ఏఈఓ శైలజ, రైతు సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## అంజినప్ప రికార్డు

● ఓరియంటల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు


అవార్డును చూపుతున్న అంజినప్ప

ధర్మవరంరూరల్, మార్చి28(ఆంధ్రజ్యోతి): తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, కళాభిషేకం నిర్వహకులు అంజినప్పకు ఓరియంటల్ బుక్‌ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. కనుమరుగవుతున్న కళా రూపాలకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో ఆంధ్రా, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలలో 221కళాభిషేకం కార్యక్రమాలు పూర్తి చేసినందుకు తనకు ఈ అవార్డు దక్కినట్లు అంజినప్ప తెలిపారు. మండలంలోని నాగలూరు వద్ద ఉన్న పీసీఎంఆర్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయన ఈ అవార్డును ఉత్తరప్రదేశ్‌లో జరిగే కార్యక్రమంలో అం దుకోవాల్సి ఉంది. అయితే పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయన వెళ్లలేకపోవడంతో ఆ సంస్థ వారే అవార్డును ఇంటికి పార్సిల్‌ద్వారా పంపినట్లు తెలిపారు.

## 8న ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సు



మాట్లాడుతున్న మల్లికార్జున

అనంతపురం విద్య, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సు ఏప్రిల్ 8న అనంతపురంలో నిర్వహించనున్నట్లు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున పేర్కొన్నారు. సీపీఐ కార్యాలయంలో ఆ సంఘం నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా ప్రకటించిందన్నారు. అనంతపురం జిల్లాలో మామిడి, అరటితోపాటు, పూలు, కూరగాయలు ఎక్కువగా పండిస్తున్నారన్నారు. ఉద్యానపంటలకు అనువైన భూములు, పండించే రైతులు ఉన్నా నీటి వనరులు కరువయ్యాయని తెలిపారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. పంటలు సాగు చేసేందుకు 800 అడుగుల మేర ఉచితంగా బోర్లు వేయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాలకు అనుబంధంగా కోల్డ్ స్టోరేజ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. భూసార పరీక్షలు, బోరుబావులకు నీటిసార పరీక్షలు చేసి ఉచితంగా పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, బండి రామకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు-బళ్లారి సెక్షన్ పరిశీలన


బళ్లారి రైల్వేస్టేషన్‌లో అధికారులతో మాట్లాడుతున్న డీఆర్ఎం గుప్తా

గుంతకల్లు,మార్చి28(ఆంధ్రజ్యోతి): రైల్వే డివిజన్‌లోని గుంతకల్లు- బళ్లారి రైల్వే సెక్షన్‌ను డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా శుక్రవారం పరిశీలిం చారు. గుంతకల్లు నుంచి ప్రత్యేక రైలులో బళ్లారికి వెళ్లిన డీఆర్ఎం అక్కడి రైల్వే స్టేషన్ యార్డును తనిఖీ చేశారు. హగిరి గూడ్స్ షెడ్‌ను పరిశీలించారు. వీరాపురం, గుంతకల్లు వెస్ట్ రైల్వే స్టేషన్‌లను భద్రతా ప్రమాణాల విషయంగా సందర్శించారు. అధికారులతో చర్చించిన మీదట బళ్లారి నుంచి గుంతకల్లు వరకూ ప్రత్యేక రైల్‌లో రీర్ విండో ద్వారా ట్రాక్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేపటి పశువుల సంత బంద్

అనంతపురం రూరల్, మార్చి28(ఆంధ్రజ్యోతి): అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం నిర్వహించాల్సిన పశువుల సంత బంద్ చేయనున్నట్లు యార్డు ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## ఈ కల్వర్టుకు మరమ్మతులెన్నడో..?



తెగిన కల్వర్టు

కంబదూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని జెల్లిపల్లి గ్రామంలో తెగిన కల్వర్టుకు మోక్షం లభించడం లేదు. ఆరు నెలల క్రితం భారీవర్షం ధాటికి కల్వర్టు కుప్పకూలిపోయింది. అ యితే ఇంతవరకు ఏ ఒక్కరూ వీటి మరమ్మతుపై శ్రద్ధ చూపడం లేదు. మూడు గ్రామాల రహదారిపై ఉండే ఈ కల్వర్టు తెగిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మంద, కుర్లపల్లి, కంబదూరు, మేళ్లకుంట గ్రామాలకు ఈ కల్వర్టు మీదుగానే వెళ్లాలి. ప్రస్తుతం ఆయా గ్రామాల ప్రజలు అక్కడే పక్కన దారి ఏర్పాటు చేసుకోని అతికష్టంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిం చి ఈ కల్వర్టుకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గోవిందయ్యదొడ్డిలో టీడీపీ జెండా కట్ట ధ్వంసం

● గడ్డపారలు తెచ్చి కూల్చేసిన వైసీపీ మూకలు

బ్రహ్మసముద్రం, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో గోవిందయ్యదొడ్డిలో వైసీపీ మూకలు సుమారు 20 మంది దాకా టీడీపీ జెండా కట్టను ధ్వంసం చేసి నానా హంగామా సృష్టించారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామంలో జెండా కట్టను కొత్తగా నిర్మించారు. దీన్ని చూసి జీర్ణించుకోలేని వైసీపీ మూకలు సుమారు 20 మంది దాకా వచ్చి ఆ జెండాను కట్టను గడ్డపారలతో ధ్వంసం చేశారు. చివరికి అడ్డొచ్చిన టీడీపీ శ్రేణులపై కూడా దౌర్జన్యానికి దిగారు. దీంతో ఇరుపార్టీల వారు ఘర్షణ పడ్డారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. శనివారం ఉదయం ఈ గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో ఇలా వైసీపీ మూకలు గొడవలకు దిగడం వల్ల స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

గుంతకల్లు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాతకొత్తచెరువు గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గుత్తి మండలం పూలకుంటకు చెందిన లక్ష్మీనారాయణ, ఆంజనేయులు బైక్‌లో వెళ్తుండగా, పెద్దవడుగూరు మండలం బుర్నాకుంటకు చెందిన వీరాంజనేయులు మరోబైక్‌లో ఎదురుగా వచ్చాడు. రెండుబైక్‌లు వేగంగా వెళ్తుండడంతో అదుపుతప్పి పరస్పరం ఢీకొన్నాయి. ప్రమాదంలో లక్ష్మీనారాయణ ఆంజనేయులు తీవ్రంగా గాయపడ్డాడు. వారిని స్థానికులు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి..**

కళ్యాణదుర్గం రూరల్: గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఒంటిమిద్ది సమీపంలోని రైల్వే బ్రిడ్జి దగ్గర శుక్రవారం చోటు చేసుకుంది. బెళుగుప్ప మండలానికి చెందిన నారాయణప్ప కళ్యాణదుర్గం నుంచి ఒంటిమిద్దె వైపు బైక్‌లో వెళ్తున్నాడు. అయితే అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం అతడిని ఢీకొంది. ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తర్వాత అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## పెట్రోల్ బంకుల పరిశీలన

పుట్లూరు, మార్చి28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏ. కొండాపురం, శనగలగూడూరు, కడవకల్లు, పుట్లూరు పెట్రోల్ బంకులను ఎస్ఐ వెంకటనరసింహం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాటిల్లోని సిబ్బందితో మాట్లాడుతూ.. అర్ధరాత్రి సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. బంకుల వద్ద సీసీ కెమెరాలు తప్పక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## హుండీల లెక్కింపు

గుంతకల్లు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుగ్గసంగమేశ్వర ఆలయంలో హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకల్ని శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు. ప్రధాన హుండీ ద్వారా రూ. 82,079లు, అన్నదాన హుండీ ద్వారా రూ. 8,466లు చొప్పున మొత్తం రూ. 90,545ల ఆదాయం వచ్చినట్లు గ్రేప్ ఆలయాల కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య తెలిపారు. గత డిసెంబరు 2 నుంచి ఈ ఏడాది మార్చి 28వ తేదీ వరకూ భక్తులు సమర్పించిన హుండీ కానుకల్ని లెక్కించామని చెప్పారు. దేవాదాయ శాఖ పరిశీలకురాలు రాణి, గుంతకల్లు హనుమాన్ సేవాసమితి సభ్యులు, అర్చకులు, బుగ్గసంగాల గ్రామస్థులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని భోగేశ్వర స్వామి ఆలయంలోని హుండీ కానుకల్ని శుక్రవారం దేవాదాయ శాఖఅధికారులు, అర్చకులు లెక్కించారు. ఏడాదిపాటు హుండీలలో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించగా రూ. 1,62,479ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గుత్తి టౌన్‌బ్యాంక్ టర్నోవర్ రూ.222 కోట్లు



మాట్లాడుతున్న టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్

గుత్తి, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): గుత్తి టౌన్ బ్యాంక్ నాలుగు బ్రాంచ్‌లలో కలిసి రూ.222 కోట్ల మేతర టర్నోవర్ నడుస్తోందని ఆ బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్ఎస్‌లో గల ది కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గుత్తి, గుత్తి ఆర్ఎస్, పామిడి, అనంతపురంలలో తమ బ్యాంక్ కార్యాకలాపాలను కొనసాగిస్తున్నామన్నారు. 2025-2026 ఏడాదికి సంబందించి గుంతకల్లు, కదిరి, డోన్‌లలో ఆర్బీఐ అనుమతిలో నూతన బ్రాంచ్‌లను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. తమ బ్యాంక్ ఆదాయం రూ.3 కోట్ల మేరకు అంచాన ఉందన్నారు. షేర్ క్యాపిటల్ రూ.6 కోట్లు దాటిందన్నారు. ఖాతాదారులు రుణాలు చెల్లించి బ్యాంక్ అబివృద్ధికి కృషి చేయాలన్నారు. బ్యాంక్ సీఈఓ మహేశ్వర ప్రసాద్, డైరెక్టర్లు రామ్మోహన్, మధుసూదన్ గుప్తా, మహేష్, వీరన్న, కృష్ణ, వెంకటేష్, రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళాశాల వార్షికోత్సవం

కళ్యాణదుర్గం రూరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత అధ్యాపకులు, విద్యార్థులు సరస్వతీ దేవి విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. తర్వాత పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎంవీ శేషయ్య, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

# పెద్దారెడ్డి ఇంటిని ఎందుకు కూల్చకూడదు?

● మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టాడు

● తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం అర్బన్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి, ఇల్లు కట్టుకున్నాడనీ, దానిని ఎందుకు కూల్చకూడదని మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మను జేసీ ప్రభాకర్‌రెడ్డి కలిసి, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కట్టుకున్న విషయంపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి 6 సెంట్లు కొనుగోలు చేసి, 4 సెంట్ల మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి, ఇల్లు కట్టుకున్నాడన్నారు. 8 నెలలుగా ఆధారాలతో అర్జీలు ఇస్తున్నాననీ, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అందుకే జాయింట్ కలెక్టర్‌కు ఆధారాలతో రికార్డులు అందజేశానన్నారు. కక్ష సాధింపుతో తమపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి విడదల రజని మాట్లాడుతున్నారనీ ఇది సరికాదన్నారు. తప్పులు చేశారు కాబట్టే అనుభవిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో తాము ఎలాంటి తప్పులు చేయకపోయినా 103 అక్రమ కేసులు బనాయించారన్నారు. కక్ష సాధింపుతో తనను జైలుకు పంపించారన్నారు. కొవిడ్ సోకినా వదిలి పెట్టలేదన్నారు. పగలు, రాత్రి వస్తుంటాయని వైసీపీ నాయకులు మాట్లాడటం అవివేకమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మంచోడు కాబట్టి కక్ష సాధింపులకు వెళ్లడం లేదన్నారు. ఆ విషయాన్ని గమనించి ఇప్పటికైనా అనవసరంగా మాట్లాడకుండా ఉండాలని రజనికి సూచించారు. ఇష్టం వచ్చినట్లు తిట్టడం పోసానికి అవసరమా..? అని నిలదీశారు. చాలా భ్రష్టు పట్టాడన్నారు. ఆయనను సినిమాలో చూసి నవ్వుకునేవారమనీ, అలాంటి ఆయనకు ఇదంతా అవసరమా అన్నారు. చట్టం ప్రకారమే వైసీపీ తప్పులను ఎత్తిచూపుతుంటే దానిని కూడా కక్ష సాధింపు అంటే ఎలాగని నిలదీశారు. తాను ఇచ్చిన ఫిర్యాదును పది రోజుల్లో పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారని జేసీ ప్రభాకర్ రెడ్డి వివరించారు.



జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి బయటకు వస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

## ఈజీమార్ట్ కిట్ల పంపిణీ



ఈజీమార్ట్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ప్రత్యేకమైన మార్ట్‌ను ఏర్పాటుచేసిందని, వినియోగించుకోవాలని ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి సూచించారు. పట్టణంలో ఏర్పాటైన ఈజీ మార్ట్ వద్ద శుక్రవారం ఆయన డ్వాక్రా మహిళలకు ఈజీమార్ట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో కిరాణాషాపులు నిర్వహించే డ్వాక్రామహిళలు ఈజీమార్ట్ అనే యాప్ ద్వారా వస్తువులను నమోదుచేసుకున్నట్లయితే ఆయా షాపుల వద్దకు ఈజీమార్ట్ వాహనం ద్వారా వస్తువులను అందజేస్తారన్నారు. కొత్త సభ్యులకు లోన్ ద్వారా రూ.50వేలు, పాత సభ్యులకు రూ.30వేల వరకు విలువలగల వస్తువులను సరఫరా చేస్తారన్నారు. డ్వాక్రా సంఘంలో ఉన్న సభ్యులు మాత్రమే ఈయాప్ ద్వారా వస్తువులను ఆర్డర్ చేసుకోవాలని సూచించారు. తాడిపత్రి నియోజకవర్గంతోపాటు శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు, యల్లనూరు మండలాలకు సంబంధించి 123షాపులకుగాను రూ.32లక్షలు ఖర్చుచేయడం జరిగిందన్నారు. తాడిపత్రి మండలానికి 37షాపులకుగాను 11లక్షలు, యాడికి మండలానికి 29షాపులకు గాను 8.50లక్షలు, పెద్దపప్పూరు మండలానికి సంబంధించి 19షాపులకు గాను రూ.4లక్షలు, పుట్లూరు మండలానికి 21షాపులకు గాను రూ.4.45లక్షలు, యల్లనూరు మండలానికి 17షాపులకు గాను రూ.4లక్షల మేర కిరాణా వస్తువులను ఈజీమార్ట్ ద్వారా అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం వీరాస్వామి, ఆయా డ్వాక్రా గ్రూపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

తాడిపత్రి: నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.7,71,279 మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో వారికి అందజేశారు. బుగ్గకు చెందిన వెంకటక్రిష్ణకు రూ.74,424, దిగువపల్లికి చెందిన దస్తగిరికి రూ.35,600, చిన్నవడుగూరుకు చెందిన పుల్లమ్మకు రూ.37,205, కుమ్మెతకు చెందిన రమాదేవికి రూ.2.50లక్షలు, చుక్కలూరుకు చెందిన విశ్వనాథరెడ్డికి రూ.1,03,650, తాడిపత్రికి చెందిన రమాదేవికి రూ.2,70,400 విలువ గల చెక్కులను అందజేశారు.

## టీడీపీ ఆవిర్భావ వేడుకలకు తరలిరండి

కళ్యాణదుర్గం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ వేడుకలను శనివారం పండుగలా జరుపుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 గంటలకు టీడీపీ జెం డా ఎగురవేసి, వేడుకలను వైభవంగా జరుపుకోవాలన్నారు. పట్టణంలోని ప్రజావేదిక వద్ద జరిగే పార్టీ ఆవిర్భావ వేడుకలకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఈకేవైసీ తప్పక చేయించాలి

బెళుగుప్ప/శెట్టూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డుదారులు నెలాఖరులోగా ఈకేవైసీ తప్పక చేయించుకోవాలని బెళుగుప్ప సీఎస్‌డీటీ బాషా, శెట్టూరు తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి శుక్రవారం వేర్వేరు ప్రకటనలలో సూచించారు. ఈకేవైసీ చేయించకపోతే వచ్చే నెల నుంచి రేషన్‌ను వేయరని చెప్పారు. కనుక ప్రతిఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.

## తాడిపత్రిలో తనకల్లు వాసి మృతి

తాడిపత్రి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): హుబ్లీ నుంచి తిరుపతికి వెళ్లే ప్యాసింజర్ రైలులో శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటి గ్రామానికి చెందిన మహబూబ్ బాషా (50) మృతి చెందాడని రైల్వే ఎస్ఐ నాగప్ప తెలిపారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మహబూబ్ బాషా గోవాకు వెళ్లేవాడని, అదేవిధంగా ఈనెల 2వ తేదీన గోవాకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో రైలులో స్పృహతప్పి పడిపోయాడని, తాడిపత్రి రైల్వేస్టేషన్‌లో అతన్ని దించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, అయితే అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారని ఎస్ఐ చెప్పారు. మృతుడికి భార్య బాబ్జాన్, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. ప్రస్తుతం వీరు అనంతపురంలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఈఓఆర్‌డీ కృష్ణకుమార్ సస్పెన్షన్..?

పామిడి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): పామిడి ఈఓఆర్‌డీ డీఆర్ కృష్ణకుమార్ సస్పెన్షన్‌కు గురైనట్లు ఆశాఖ కమిషనర్ కే ఆనంద్ జారీ చేసిన ఉత్తర్వులు శుక్రవారం రాత్రి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కర్నూలు జిల్లా పత్తికొండ గ్రామ పంచాయతీలో 2013 సంవత్సరంలో ఈఓగా పనిచేస్తున్న సమయంలో ఆర్థిక అవకతవకలే ఈ సస్పెన్షన్‌కు కారణమని సమాచారం. పంచాయతీలో కాంట్రాక్ట్ వర్కర్ల జీతాలు చెల్లింపు బిల్లులో అక్రమాలకు పాల్పడడంపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది. ఈ విషయంపై ఎంపీడీఓ తేజోత్స్నను అడగ్గా సస్పెన్షన్ అయినట్లు అనధికారికంగా తెలుసునని, అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు అందలేదని వెల్లడించారు.

## 30 మంది బైండోవర్

పుట్లూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని మడుగుపల్లి గ్రామశివారులో బయన్నస్వామి తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా శుక్రవార పలువురిని బైండోవర్ చేసినటు ఎస్ఐ వెంకటనరసింహం తెలిపారు. ఈ సందర్భంగా ఇరువర్గాలకు చెందిన 30మందిని బైండోవర్ చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు తిరుణాల జరుపుకోవాలని సూచించారు.

## నియామకం

ఉరవకొండ, మార్చి 28(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉరవకొండకు చెందిన మాజీ ఎంపీపీ ఎర్రిస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడి నుంచి నియామక ఉత్తర్వులు అందినట్లు శుక్రవారం ఆయన ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

● సీపీఎం డిమాండ్



పామిడిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

పామిడి, మార్చి 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు అనిమిరెడ్డి మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీల విధానాలను రద్దు చేయాలని కోరారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలపై రూ.32,166కోట్లు భారం వేసిందన్నారు. అలాగే ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరుతో మరో రూ. 17,137 కోట్లు భారం వేసిందన్నారు. ఇదే తప్పిదాన్ని ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందన్నారు. మరోసారి ప్రజలపై భారం మోపాలని ప్రయత్నించడం సబబుకాదన్నారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల మీటర్ల తయారీ పరిశ్రమలకు, సాఫ్ట్‌వేర్ కంపెనీలకు లబ్ధి చేకూరడం తప్ప ప్రజలకు ఒరిగిందేమీలేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, నాయకులు ఈశ్వరయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

●ఉరవకొండ: స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అలాగే వజ్రకరూరు తహసీల్దార్ కార్యాలయంలో సీపీఎం నాయకులు ఈ మేరకు తహసీల్దార్ నసీర్ అహ్మద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, సుంకన్న, రామాంజనేయులు, శీనప్ప, సిద్ధప్ప, మురళి, సుధాకర్, హమాలి పెద్దన్న, ప్రకాష్ పాల్గొన్నారు.

● కళ్యాణదుర్గంరూరల్: విద్యుత్ ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటును రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అచ్యుత్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రంగనాథ్, ఎస్ఎఫ్ఐ నాయకులు భవిత్, బాలాజీ, గాంధీ, ఒంటిమిద్దె గోవిందు, రామచంద్ర పాల్గొన్నారు.

●గుంతకల్లు: పెంచిన విద్యుత్ ట్రూయాప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని సీపీఎం నాయకులు పట్టణంలోని ట్రాన్స్‌కో ఏడీఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీ శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ ,నాయకులు ఎస్ నాగరాజు, సురేంద్ర, రామునాయక్, షాషా, అబ్దుల్లా, ఓబులేశు, సూరి, ఈరన్న, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

కళ్యాణదుర్గం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని టౌన్ సీఐ యువరాజు హెచ్చరించారు. పండుగల సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వాహనాల రద్దీ తీవ్రంగా ఉండటంతో శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్డు పక్కను తోపుడుబండ్లు పెట్టుకుని వ్యాపారం సాగిస్తున్న వారికి తగిన సలహాలు, సూచనలు ఇస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయకుండా ఆ వాహనదారులకు సూచనలు ఇచ్చారు.

## సరుకుల పంపిణీ

గుంతకల్లు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీపీఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు టీ పరశు రాముడు ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా పేద హిందూ, ముస్లింలకు శుక్రవారం నిత్యావసర సరుకుల ను పంపిణీ చేశారు. స్థానిక నూరానీ మసీదు పక్కన ఉన్న ట్రస్టు కార్యాలయంలో సుమారు 125 కుటుంబాలకు సరుకులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శకుంతల, హాజీ, చెన్నకేశవస్వామి, ఆరిఫ్, శంకర్, మురారి, ప్రసాద్ పాల్గొన్నారు.

**ఆస్పత్రిలో పారిశుధ్య సిబ్బందికి..**

పామిడి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందికి ఆ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, డాక్టర్ మహిషా, హెడ్ నర్సు శివకుమారి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


## పింఛన్ రీ వెరిఫికేషన్ కోసం పడిగాపులు



పడిగాపులు కాస్తున్న వృద్ధులు

కళ్యాణదుర్గం రూరల్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం పింఛన్ రీ వెరిఫికేషన్ కోసం వృద్ధులు పడిగాపులు కాశారు. వారంలో బుధ, గురు, శుక్ర వారాల్లో ప్రతి రోజు 50 మంది పింఛన్‌దారులకు రీ వెరిఫికేషన్ చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రీవెరిఫికేషన్ కోసం వృద్ధులు ఉదయం 8 గంటలకు ప్రభుత్వాస్పత్రి వద్దకు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలు కావస్తున్నా వైద్యాధికారి ఆస్పత్రికి రాలేదు. దీంతో వృద్ధులు చెట్ల కింద పడిగాపులు కాశారు. రీ వెరిఫికేషన్ అనంతరం తమ గ్రామాలకు వెళ్లేటప్పటికీ చాలా సమయం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమయపాలన లేకుండా వైద్యాధికారులు వస్తుండడంతో తమకు తిప్పలు తప్పట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన



నిరసన తెలుపుతున్న ముస్లింలు

కంబదూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో ప్రవేశపెట్టే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మండలకేంద్రంలో ముస్లింలు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన చేపట్టారు. తొలుత అందరూ స్థానిక జామియా మసీదు వద్దకు చేరకున్నారు. అక్కడ నిరసన చేపట్టారు. పలువురు మాట్లాడుతూ.. ఈ బిల్లుతో దేశ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఎంతో నష్టపోతారన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడుతుండడంతో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని ముస్లిలకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా చూడాలని కోరారు. ముస్లిం మత పెద్దలు అల్లాబకాష్, రఫీ, బాషా సాబ్, మహబూబ్ సాబ్, మౌలానా యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



భోజనం వడ్డిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, మార్చి28(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అజీజియా షాదీమహల్‌లో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటైంది. ముస్లింలు భారీగా తరలివచ్చారు. తొలుత కాలవ ఉపవాసదీక్షలున్న వారి చేత దీక్ష విరమింపజేసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ముస్లింలకు తగిన ప్రాధాన్యతనిచ్చి, వారి మనోభావాలను గౌరవించి నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. చంద్రబాబు సీఎం ఉన్నంత కాలం రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల హక్కులకు ఎలాంటి భంగం కలగదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మైనార్టీలకు ఎలాంటి కష్టమొచ్చినా అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం విందులో ముస్లింలకు ఆయన భోజనం వడ్డించారు. పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జేసీ అశ్మిత్

తాడిపత్రి: పట్టణంలోని వికాస్ స్కూల్ సమీపంలో ఉన్న మసీదులో ముస్లింలు శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అందరినీ పేరుపేరునా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత విందులో పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్‌గా బోయ లక్ష్మీదేవి



కళ్యాణదుర్గం, మార్చి 28(ఆంధ్రజ్యోతి): కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా గోళ్ల గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులభర్తీలో భాగంగా ఈమె పేరును శుక్రవారం ప్రకటించింది. దీంతో గోళ్ల గ్రామంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మహిళకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది. రాజకీయంగా ఎంతో గుర్తింపు పొందిన గోళ్ల బాధన్న కుటుంబానికి చెందిన బోయ లక్ష్మీదేవికి ఎంటెక్ వరకు చదివి ఉన్నత విద్యావంతురాలిగా పేరుంది. ఆమెకు ప్రభుత్వం మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ పదవిని కట్టబెట్టింది. కొన్నేళ్ల క్రితం ఆమె మామ అయిన గోళ్ల బాధన్న మృతి చెందారు. టీడీపీలో సీనియర్ నాయకుడిగా పనిచేసిన బాధన్న మార్కెట్ యార్డు చైర్మన్‌గా, సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా, జడ్పీటీసీ సభ్యుడిగా, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా సేవలందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఈయన మంచి గుర్తింపు పొందారు. ఈ కుటుంబానికి నామినేటెడ్ పదవిని ఇవ్వడంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు క్రియాశీలకంగా పనిచేశారు. బోయ లక్ష్మీదేవి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తమకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేనికి కృతజ్ఞతలు తెలిపారు.

## తుప్పు పడుతున్నా.. వేలం వేయరా?



పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న బైక్‌లు

శెట్టూరు, మార్చి 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్రవాహనాలు వందల సంఖ్యలో మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మూలన పడ్డాయి. అయితే నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా.. పోలీసుఅధికారులు వాటికి వేలంపాట నిర్వహించడం లేదు. దీంతో అవి ఎండకు ఎండి, వానకు తడిచి తుప్పు పడుతున్నాయి. ఇప్పటికే పలు ద్విచక్ర వాహనాల్లో సామగ్రి సైతం మాయమవుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. వేలంపాట నిర్వహిస్తే ఆసక్తి గలవారు వాటిని కొనుగోలు చేస్తారు. ప్రభుత్వానికి కూడా ఆదాయం చేకూరుతుంది. ఇలా తుప్పుపడితే ఏమి ప్రయోజనమని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులైనా స్పందించి వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు వేలంపాట నిర్వహించాలని వారు కోరుతున్నారు.

## ఇసుక రీచ్ ఏర్పాటుకు అడ్డుకట్ట

పెద్దపప్పూరు, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం పక్కన పెన్నానది ఒడ్డున ఇసుకరీచ్ ఏర్పాటు చేయాలని అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలిస్తుండగా.. మాదిగ దండోరా నాయకులు అడ్డుకున్నారు. ఇసుక రీచ్ ఇక్కడ వద్దని తెలిపారు. గతంలో పెన్నానది ఒడ్డున ఇసుక తీసినందుకు చాలామందికి అనేక సమస్యలు ఎదురయ్యాయని అన్నారు. కనుక ఇసుకరీచ్ ఇక్కడ ఏర్పాటు చేయరాదని చెప్పారు. దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా పురుషోత్తం ,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మీ మాటే ముఖ్యం

తాడిపత్రి, మార్చి28(ఆంధ్రజ్యోతి): మీ మాటే ముఖ్యం అనే కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఇందులో పలు గ్రామాల ప్రజలు వచ్చి భూమికి సంబంధించి సమస్యలపై అర్జీలు అందజేశారు. అనంతరం ఏఎస్పీ తహసీల్దార్ రజాక్‌వలితో మాట్లాడి ఈ సమస్యల్ని పరిష్కరించాలని కోరారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

బొమ్మనహాళ్, మార్చి 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లుదేవనహళ్లి లో చట్టాలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ మునివేలు, ఈఓపీఆర్డీ దాస్, ఎస్ఐ నబీరసూల్ మాట్లాడు తూ ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.